https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

15 ANNIVERSARY

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

సోమవారం | 03-03- 2025 సంపుటి: 15 , సంచిక: 333 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### నాకు రాజకీయ ఓనమాలు నేర్పింది వనపర్తే..

## అభివృద్ధి చేసి ఆ రుణం తీర్చుకుంటా



**- వనపర్తి బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**- పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన**

**వనపర్తి, మార్చి 2 (ప్రజా కలం ప్రతినిధి)**

కృష్ణానది జలాలను ఆంధ్రా కొల్లగొడుతుందంటే దానికి కారణం నాటి సీఎం కేసీఆరే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వెనుకబడిన జిల్లా నుంచి సీఎం అయిన తర్వాత తాను రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత జోలెలు పట్టుకుని దిగిపోండి అంటున్నారని మండిపడ్డారు. వనపర్తితో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, విద్యతోపాటు విద్యార్థి రాజకీయాల్లో ఓనమా లు నేర్పించింది వనపర్తేనని చెప్పారు. అలాంటి వన పర్తిని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైసీ పీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అక్కడికి వెళ్లి రోజమ్మ పెట్టిన రొయ్యలపులుసు తిని రాయలసీమ రతనాలసీమ కావాలని అందుకు తన సహకా రం ఉంటుందని చెప్పి, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పునాది వేశారని ఆరోపించారు. ఎక్కడి నుంచో వచ్చి పాలమూరులో పోటీ చేస్తే గెలిపించిన ఈ ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పండబెట్టాడని దుయ్యబట్టారు. గడిచిన పదేళ్లు ఎస్‌ఎల్‌బీసీ పనులు చేయకపోవడం వల్లనే 8 మంది ప్రాణాలు పోయాయని ఈ పాపం కేసీఆర్‌ది కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తెలంగాణ ప్రజలపై కిషన్‌రెడ్డి బుసలు**

తాను సీఎం అయిన తర్వాత హైదరాబాద్‌లో మెట్రోరైలు విస్తరణ కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పలుమార్లు కలిసి విన్నవించినా అధికారులతో నివేదికలను పంపి నా పట్టించుకోలేదన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ తమిళనాడుకు, కర్ణాటకలోని బెంగళూరుకు శోభ మెట్రోరైలును తీసుకొని వెళ్తుంటే తెలంగాణకు కిషన్‌రెడ్డి ఎందుకు మెట్రోరైలును తీసుకొని

తరువాయి 2వ పేజీలో...



## 3000 కోళ్లు మృతి

**బర్డ్ ఫ్లు వచ్చిందా లేక ఎండ ప్రభావంతో మృతి చెందాయ**

**మెదక్ మార్చ్ 02(ప్రజాకలం ప్రతినిధి)**

మెదక్ జిల్లా ఓ పౌల్ట్రీఫామ్ లో 3000 కోళ్లు మృతి చెందాయి,ఈ మృతి బర్డ్ ఫ్లు వచ్చిందా లేక ఎండ ప్రభావంతో మృతి చెందాయ అని కోళ్ల ఫారం యజమాని అయోమయంలో పడ్డాడు. ఈ ఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయినీజలాల్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. నాయినీజలాల్ గ్రామానికి చెందిన పౌల్ట్రీఫామ్ యజమాని సతీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఆదివారం గంటల వ్యవధిలోని 1000, సోమవారం తెల్లవారుజామున 2000 కోళ్లు టోటల్గా 3000 కోళ్లు మృతి చెందాయని,సుమారుగా 6 లక్షల రూపాయల వరకు నష్టపోయామని ప్రభుత్వం స్పందించి నాకు ఆర్థిక సహాయం అందించేలా చూడాలని పౌల్ట్రీఫామ్ యజమాని సతీష్ గౌడ్ కోరారు.



**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య వివరణ**

జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లు సంబంధించిన ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



అంతేకాకుండా కోడిగుడ్డు తింటే బర్డ్ ఫ్లు వ్యాధి వస్తుందో అని కొంతమంది ప్రజలు కోడి గుడ్డు తినడం మానేస్తున్నారని, కోడిగుడ్డు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు.

అంతేకాకుండా కొల్చారం మండలం నాయినీజలాల్ గ్రామంలో కోళ్లు మృతిచెందినట్లు సమాచారం వచ్చిందని సోమవారం పౌల్ట్రీఫామ్ వెళ్లి పరిశీలించి కోళ్ల ఫారం యజమాని న్యాయం చేస్తామన్నారు.

## సేవా దృకృథంతో వైద్య సేవలు అందించాలి

**: ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**నాగోల్,మార్చి 2 (ప్రజా కలం )**

వైద్యరంగం అతి పవిత్రమైనదని సేవా దృకృథ భావంతో వైద్య సేవలు అందించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధి ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 2 లో ఆదివారం శ్రీనివాస చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు.

డాక్టర్ శ్రీనివాస్ బాబు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఉస్మానియా క్యాంపస్లో ఎంబిబిఎస్ పూర్తి చేసి పీడియాట్రిషన్ గా సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నాగోల్ బండ్లగూడ ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 2 లో 24 గంటలు ఎమర్జెన్సీ సేవలతో అన్ని అధునాతన ల్యాబ్ తో చిల్డ్రన్ హాస్పిటల్ ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సామాన్యులకు అందుబాటు ధరలతో సేవలు అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ ఆనర్ గా నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వాల నిరంకుశ ధోరణిని ఎదిరించాలి -ప్రొఫెసర్ కాశీం

**గజ్వేల్:02 మార్చ్ ( ప్రజా కలం)**

గజ్వేల్ లో టిపిటిఎఫ్ నిర్వహించిన విద్యా సదస్సులో ప్రొఫెసర్ కాశీం పాల్గొని సంక్షేమ కాలంలో మేధావుల పాత్ర అన్న అంశంపై ప్రసంగించారు. సంక్షోభ కాలంలో ఎన్ని అణచివేతలు ఎదురైనా సమా జ శ్రేయస్సుకు పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. భారతదేశం అన్ని మతాలు, కులాలతో సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమని దేశ ఉపాధ్యాయులు, మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషి చేయా ల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ మేధావులు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని పేర్కొన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడు తూ ప్రభుత్వాలు విద్యను ప్రైవేటుపరం చేసే ఆలోచనలను, ప్రయత్నాలను మానుకొని ప్రభుత్వ పాఠశాలను మరింత బల పడేటట్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, జోన్ కన్వీనర్ జే.శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ప్రకాష్ రావు, ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రామచంద్రం, వై.అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీవిరమైన పొందిన ఉపాధ్యాయుడు బి రాజులును ఘనంగా సన్మానించారు.



### ఎక్కడ చూసినా

## మద్యమే!

**జిల్లావ్యాప్తంగా పదిహేను వందలకు పైగా బెల్టు షాపులు**

**కిరాణా దుకాణాల్లోనే కొనసాగుతున్న వైనం**

**తాగునీరు దొరకదేమోగాని.. మద్యం మాత్రం గ్యారెంటీ**

**ఆగమవుతున్న పేదల బతుకులు**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ యంత్రాంగం**

**జగిత్యాల మార్చ్ 02 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :**

జిల్లాలోని పట్టణాల్లో,గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్నది. కిరాణా దుకాణాల కంటే ఎక్కువగా మద్యం దుకాణాలున్నాయి. జిల్లాలోని పల్లెల్లో,పట్టణ ప్రాంతాల్లో వేసవి కాలంలో తాగునీటి కష్టాలు వస్తాయేమోకాని మద్యం మాత్రం ఎక్కడపడితే అక్కడ దొరుకుతుండడం గమనార్హం. మద్యానికి బానిసలై ఎంతోమంది పేదల బతుకులు ఆగమవుతున్నప్పటికీ జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నది. బెల్టు షాపులు ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం. ఎక్సైజ్ శాఖకు ప్రతినెలా మామూళ్లు వస్తుండ డంతో బెల్టుషాపుల నిర్వహణను చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గ్రామాల్లో సారా రక్కసి సమూలంగా పోయినప్పటికీ మద్యం ఏరులై పారుతున్నదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మామూళ్లు అందడంతో చూసీచూడనట్లు..**

జిల్లావ్యాప్తంగా కేవలం 71 లైసెన్స్‌డ్ మద్యం దుకాణాలుండగా.. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించే బెల్టు షాపులు సుమారు పదిహేను వందలకు పైగా ఉన్నాయి. ఒకటి రెండు మినహా మిగతా కిరాణా దుకాణాల్లోనే బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. ఆశ్చర్యమేమిటంటే పట్టణ కేంద్రల లోని సంబంధిత అధికారుల ఆఫీస్‌కు ఎదురుగా ఉన్న కిరాణా దుకాణాల్లో తెల్లవారు జాము నుంచే బహిరంగంగానే మద్యాన్ని విక్రయిస్తున్నారు.

**ఫిర్యాదు చేస్తేనే దాడులు**



ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినా మామూళ్లతో సరిపెట్టుకొని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో ఏదైనా సంఘటన జరిగితే తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు తదనంతరం ఎలాంటి కేసులు లేకుండా వదిలేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఎక్సైజ్ అధికారుల అండదండలతో గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు కొనసాగిస్తున్నారు. మరోవైపు బెల్టు షాపుల్లో రూ.20 నుంచి రూ.50 వరకు మద్యంపై అధికంగా వసూలు చేస్తున్నారు. లైసెన్స్‌డ్ మద్యం దుకాణాల ద్వారా 40 శాతం మేర విక్రయాలు జరుగుతుండగా.. బెల్టు షాపుల ద్వారా 60 శాతం మేర జరుగుతుం డడం గమనార్హం.

**జిల్లా లో బెల్ట్ షాపులు లేవు..**

**మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం**

**-సత్య నారాయణ ,**

**జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్**

జిల్లా లో పట్టణాల్లో గాని, గ్రామాల్లో గాని అసలు బెల్ట్ షాప్ లు లేనే లేవు,బెల్ట్ షాప్ లు ఉన్నట్టు ఎవరూ ఫిర్యాదు చేసినా తప్పనిసరిగా స్పందించి చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు చేస్తే బెల్టు షాపులను మూసివేస్తాం.

### తీన్మార్ మల్లన్న భవిష్యత్తు

## బీసీల చేతుల్లోనే?

**కాంగ్రెస్ టార్గెట్ చేయనున్న ఎమ్మెల్సీ**

**తెలంగాణలో చంద్రబాబు ఎంట్రీ బీసీ నినాదమే ఎజెండా?**

**హైదరాబాద్, మార్చి 2 (ప్రజా కలం ప్రతినిధి)**

తెలంగాణ కాంగ్రెస్ ను బీసీ నేతల ముసలం చిచ్చుపెట్టు నుందా? బీసీ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన నేత పై వేటు వేయడంతో ఈ అంశం తెరమీదికి వచ్చింది. ఇలా వేటు వేయడం వెనక ఎవరి హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి.



తరువాయి 2వ పేజీలో...

# అభివృద్ధి చేసి ఆ రుణం తీర్చుకుంటా

మొదటి పేజీ తరువాయి...

రాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని మోదీని కలవడం జరిగిందని, అందుకు ఆయన మంచిగానే ఉన్నాడని కానీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాత్రం తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా తెలంగాణ ప్రజలపై బుసలు కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈడీలు, సీబీఐలు రావొద్దని మోదీ దగ్గర కిషన్‌రెడ్డి ఉన్నాడని, చీకటి మిత్రుడు కేసీఆర్ అధికారం పోయిందన్న బాధ కిషన్‌రెడ్డిలో కనిపిస్తుందని ఆరోపించారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిందని, గత 11 ఏండ్ల కాలంలో మోదీ కేవలం కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు రెండు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. పాలమూరు బిడ్డలు అమాయకులని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారని.. వాళ్లకు తిక్కలేస్తే బండకేసి కొడుతారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిందే వనపర్తి

తెలంగాణ మలిదశ ఉద్యమానికి 2000 సంవత్సరంలో గజ్జె కట్టింది.. కాలు దువ్వింది. వనపర్తి నుంచే అని, ఆ ఉద్యమానికి ఊ పిరిపోసింది అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. వనపర్తి మండలం కాసింనగర్ ఎత్తిపోతల పథకం కావాలని, చివరి శ్వాస వరకు పేదలకు వైద్యసేవలు అందించిన డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి పేరుపెట్టాలని చిన్నారెడ్డి కోరారన్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు కాసింనగర్ ఎత్తిపోతల పథకానికి డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి, అదేవిధంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరినట్లు ప్రభుత్వ ఆస్పత్రులకు మాజీ ఎమ్మె ల్యేలు డాక్టర్ జయరాములు, డాక్టర్ బాలకిష్టయ్య పేర్లు పెట్టడం జరుగుతుందని సభపై ఉన్న సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు జారీ చేశారు.

వనపర్తి నుంచి గెలిచిన ప్రజాప్రతినిధుల మధ్య ఎలాంటి కక్షలు లేవని, కానీ గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి రాజకీయాలను కలుషితం చేశారని మండిపడ్డారు.

శిల్పారామం పక్కన 150 స్టాల్స్ ఏర్పాటు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా పథకాలను అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వంలో చంద్రగ్రహణం పట్టించి సున్నా, వడ్డీ, పావలా వడ్డీరుణాలను ఇవ్వలేదన్నారు. వనపర్తి సాక్షిగా రూ.1,000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామన్నారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

స్పీచ్‌కు దూరంగా చిన్నారెడ్డి

బహిరంగసభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రసంగించలేదు. అధికారికంగా వెలువడిన షెడ్యూల్‌లో రాష్ట్ర ప్రణాళిక చిన్నారెడ్డి స్పీచ్ ఉన్నట్టు పేర్కొన్నాఎందుకు మాట్లాడనివ్వలేదని ప్రశ్నలు తలెత్తాయి. వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న వర్గపోరే కారణమై ఉండొచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పంచా యతీ రాజ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం, మండలాల్లో రూ.40కోట్లతో బీటీ రో డ్లు, నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణానికి రూ.510 కోట్లు, నూతన ఐటీ టవర్ నిర్మాణానికి రూ.22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ.47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, పెబ్బేర్ 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి రూ.11.20 కోట్లు, శ్రీరంగాపురం ఆల యాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.1.5 కేటాయించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదు ల్లా కొత్వాల్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ ఆదర్శ సురభి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి రథోత్సవం

గజ్వేల్ నియోజకవర్గం:02 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి స్వామి రథోత్సవం శివనామ స్మరణతో భజన పాటలతో గ్రామంలోని పురవీధుల చుట్టూ శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయం వరకు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఉమమహేశ్వర స్వామి ఊరేగింపు ప్రతిమలకు గ్రామ ప్రజలు ఇంటికో రాగి బిందెల నీళ్లతో గంగ స్థానం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుండం పట్ల వెంకట నరసింహ శర్మ మాట్లాడుతూ సుమారు కాకతీయుల కాలంలో మన ఆలయాన్ని భక్తులతో నిర్మింప చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జరగబోయేటటువంటి సేవా కార్యక్రమాలు స్వామి వారి సేవలకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా అప్పటి రాజుల కాలం నుండి జాగిరిదారులు, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినటువంటి స్వామివారికి సేవా కైంకర్యాల కోసం భూమిని ఇప్పించడం జరిగిందన్నారు. సుమారు మూడు ఎకరాల పైగా భూమి కొండపోచమ్మ ప్రాజెక్టులో పోయిందని దానికి పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలయ భూమి పరిహారం అందజేస్తే శిథిలావస్థలో ఉన్న ఆలయం పునర్ నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు కోరారు. వచ్చేటటువంటి కాకతీయుల కాలం నాటి నుండి ప్రతి ఏటా స్వామి వారి పంచాయినిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజులగా అంగరంగ వైభవంగా దిగ్విజయంతో జరుపుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినం మొదలుకొని గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ ,గ్రామ పెద్దలు, ఒక చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని స్వామివారి సేవా కార్యక్రమాలు చేసుకోవాలనేది నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్,వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ ,ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు, కుమ్మరి లక్ష్మణ్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం గ్రంథాలయాన్ని ప్రారంభించిన మల్‌రెడ్డి రాంరెడ్డి



నాగోల్, మార్చి2(ప్రజా కలం )

నాగోల్ డివిజన్‌లోని శ్రీ సాయి నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక ఆవశ్యకత మాత్రమే కాకుండా, అన్ని వయసుల వారికి విజ్ఞానాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. సీనియర్ సిటిజన్ల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయం వారికి సమాజంతో మరింత మమేకమయ్యేలా చేస్తుందని, పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించడంలో ఈ తరహా గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సాయి నగర్ లోని ప్రస్తుత సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటికి త్వరలోనే పరిష్కార మార్గం చూపేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా 44 కాలనీల వాసులు ఎదుర్కొంటున్న జీవో 118 సమస్యను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో , ఎమ్మెల్యేగా ఉన్న మల్‌రెడ్డి రంగా రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాలతో కూడిన స్థలాన్ని క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జీవో 118 తీసుకొచ్చి కన్వీయన్స్ డీడ్‌తో పూర్తి హక్కులు అని చెప్పి గజానికి రూ.250 లెక్కన నివాసితుల వద్ద ఫీజును వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ చేసివ్వబడిన కన్వీయన్స్ డీడ్ లోపభూయిష్టంగా ఉండడం వలన అనేక కొత్త సమస్యలు తలెత్తాయి. కేవలం ప్లాటు క్రమబద్ధీకరించి, నిర్మాణాన్ని క్రమబద్ధీకరించక పోవడం వలన సమస్యలు వచ్చాయి. కావున పాత విధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కి ఈ సమస్యపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థాయిలో ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, సురేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, గ్రంథాలయ ఫోరం ప్రతినిధులు దయానంద్ రెడ్డి, శ్రీనివాస చార్యులు, రామచంద్రా రెడ్డి, కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రేవంత్, ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు లోకేష్ రెడ్డి, జేబీ గౌడ్, అరుణ్, కిరణ్, శివ, స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న భవిష్యత్తు

# బీసీల చేతుల్లోనే?

### కాంగ్రెస్ టార్గెట్ చేయనున్న ఎమ్మెల్సీ

### తెలంగాణలో చంద్రబాబు ఎంట్రీ బీసీ నినాదమే ఎజెండా?

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ అంటేనే రెడ్డి రాజ్యమా? అన్న ప్రశ్న మరోసారి నేతలను వేధిస్తుంది.

కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన మల్లన్న? మల్లన్న టార్గెట్ కాంగ్రెస్?

బీసీ నేత పై వేటు వేయడంతో కాంగ్రెస్ నేతల్లో పార్టీ నియమావళి కిలోబడాల్సిందే అని హెచ్చరికలు చెప్పకనే చెప్పారు. దీనితో పార్టీనిగానీ, కాంగ్రెస్ నేతలకు వ్యతిరేకంగా నోరు పారేసుకుంటే కచ్చితంగా చర్యలు చెప్పని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తీన్మార్ మల్లన్నను టార్గెట్ చేశారా? లేక ఆయన కాంగ్రెస్ నేతలను, సీఎం రేవంత్ రెడ్డిని రార్గెట్ చేశారా అన్నది ప్రజలు నిర్ణయం చేయనున్నారు. గతం కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీకి, ఇటు నేతలకు కొరకరాని కొయ్యగా మారిన మల్లన్నకు చెక్ పెట్టాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా సమయం చూసి దెబ్బకొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా పార్టీ ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ తెలంగాణకు రావడం తో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ లకు కలిసివచ్చింది. ఇదే సరియైన సమయం అని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. దీనితో ఎమ్మెల్సీ మల్లన్న పై వేటుకు మార్గం పడినట్లైంది. దీనితో తప్పని సరి పరిస్థితుల్లో మల్లన్న పై వేటుపడిందని చెప్పక తప్పదు. ఇటు రాష్ట్రం కాంగ్రెస్ నేతలు, అటు ఢిల్లీ పెద్దలకు ఒక్క దెబ్బతో సమాధానం లభించిందని జబ్బలు ఎగరేస్తున్నారు.

కాంగ్రెస్ లో రెడ్డి ఆధిపత్య, మల్లన్న పై వేటు

కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్ల పార్టీ అన్ని ముద్ర కూడా ఉంది. ఆదే విధానంను త్జాజాగా టీ కాంగ్రెస్ లో కొనసాగు తుందన్న వాధనలు సైతం తెరమీదికి వస్తున్నాయి. తాజాగా బీసీ నేత ఎమ్మెల్సీ మల్లన్న పై వేటు వేయడంతో కాంగ్రెస్ లో మళ్లీ రెడ్డి నాయకులదే ఆధిపత్య పోరు సాగుతుందని నేతలు చెప్పుతున్నారు. మల్లన్న విషయాన్ని రెడ్డి నేతలు కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లడంతో పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ తో మాట్లాడి నిర్ణయం తీసుకోవాల్సిందే అని ఆధేశాలు జారీ చేసిటన్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే రాష్ట్రకాంగ్రెస్ ఇన్చార్జీగా పదవీ బాధ్యతలు చేపట్టిన మీనాక్షీ నటరాజన్ రాకతో ఈనిర్ణయం తీసుకుని ఢిల్లీ నేతలకు సమాచారం అందించారా అన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

మల్లన్న రాజకీయానికి చెక్ పెట్టిన బీసీ నినాదం

కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన తీన్మార్ మల్లన్న ఒక్కసారిగా బీసీ వాదంను తెరమీదికి తీసుకువచ్చి, తన మార్క్ కోసం,ఇటు బీసీల కోసం ప్రయత్నం చేశారని చెప్పక తప్పదు. కానీ ఆ వాదన ఆయనకు తీరని నష్టాన్ని తీసుకువచ్చిందని ఆలస్యంగా తెలుకున్నారు. ఆ విషయమే ఆయన పై వేటు కారణమైందని మల్లన్నకు తెలిసిరాలేదు. పార్టీలో ఉంటూ కాంగ్రెస్ నేతలను విమర్శించడంతో ఆయన తీరు పై కొద్ది మంది నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనితో ఆయన్ను పార్టీ నుండి తప్పించాలని కొద్ది మంది నేతలు సైతం పార్టీ అధ్యక్షుడికి పిర్యాధు చేసినట్లు సమాచారం. ఇదే విషయం లో సీఎం రేవంత్ రెడ్డి కాస్త ఆలోచనలో పడినట్లు తెలిసిందే,కానీ మల్లన్న పై సమయం చూసి దెబ్బకొట్టారని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక వైపు పార్టీకి వ్యతిరేకంగా, మరో వైపు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడిన తీరుతో ఆయన్ను పార్టీ నుండి తొలగించినట్లు గాంధీ భవన్ లో చెప్పుకుంటున్నారు. కానీ ఇదే విషయంలో మల్లన్న ను సమాధానం చెప్పాలని గతంలో నోటీస్ జారీ చేసినా.. తొక్కలో నోటీసులు ఎవరి సమాధానం చెప్పాల్సి అవసరం లేదని విషయాన్ని కూడా పార్టీ గుర్తించినట్లు తెలుస్తుంది.

తెలంగాణలో బీసీ వాదంతో చంద్రబాబు ఎంట్రీ?

ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. టీడీపీలో చంద్రబాబు తో కలిసి ఆయన కింద పని చేశారు. తాజాగా బీసీలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి చెప్పడం,రాజకీయాలు అటు వైపు మల్లాయి. ఇక తెలంగాణ రాష్ట్రంలో టీ టీడీపీని బలోపేతం చేయాలని ఆలోచనలో ఉన్నా అందుకు సహకరించే నేత కావాలి. అందుకోసం రేవంత్ ను వాడుకుంటారని వార్తుల వినిపిస్తున్నాయి. లేదా రేవంత్ ను బీజేపీలోకి పంపి తన కళను సకారం చేసుకునే ఆలోచనలో ఉన్నారని సమాచారం. కానీ అంత సలువైన పని కాదని తెలుస్తుంది. బీసీ నినాదంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్తగా ఎంట్రీ ఇవ్వాలని చంద్రబాబు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అందుకోసం



తీన్మార్ మల్లన్నను చేరతీస్తే భవిష్యత్తులో తెలంగాణలో టీడీపీకి ఇటు బీసీలకు న్యాయం చేసినట్లు అవుతుందని చంద్రబాబు లెక్కలు వేస్తున్నారు. చంద్రబాబు, రేవంత్ లు కలిసి బీసీలకు న్యాయం చేస్తారా? లేక బీజేపీలోకి ఎంట్రీ ఇస్తారా అన్నది మాత్రం భవిష్యత్తులో తేలనుంది.

బీసీల రాజకీయ పార్టీ?

ప్రజానాడిని తెలుసుకున్న తీన్మార్ మల్లన్న తన విధానంలోనే మళ్లీ ప్రజల్లోకి వెల్లి బీసీ నినాధంతో నేతలు ఐక్యం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. భవిష్యత్తులో బీసీల కోసం ఓ రాజకీయ పార్టీని కూడా స్థాపించాలని ఇప్పటికే బీసీ నాయకులు, పెద్దలు, మేధావులతో చర్చించారు. దీనితో రాష్ట్రంలో బీసీల పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన రాజకీయం చేసినా ఆశ్చర్య పోనవసం లేదు. కానీ రాజకీయ పార్టీని ప్రారంభించి రాణించాలంటే అంత సులువు కాదు. గతంలో దేవేందర్ గౌడ్ సైతం పార్టీని ప్రారంభించి, కొద్ది కాలం పాటు నడిపించారు కానీ మల్లన్నకు ఆ సత్తా ఉందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఆయన ముందున్న సవాల్.

బీసీల చేతుల్లో తీన్మార్ మల్లన్న రాజకీయ జీవితం

ఎమ్మెల్సీగా గెలిచిన మల్లన్న తర్వాత రాజకీయంగా తన ప్రత్యేకతను చాటుకునేందుకు కాంగ్రెస్ పార్టీని వినియోగించుకు న్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ లో ఉంటూనే, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం, నేతల తీరును ఎండగట్టడం అందుకు సాక్ష్యాలు. పార్టీ నుండి తనను బయటకు పంపిస్తే చాలు అన్న కోణంకూడా ఇక్కడ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ వేటు వేయడంతో తనకు స్వేచ్ఛా లభించిందని తన ఇష్టానుసారం గా ప్రజల్లోకి వెల్లే అవకాశం కలిసి వచ్చింది .ఏది ఏమైనా తీన్మార్ మల్లన్న రాజకీయ భవిష్యత్తును బీసీలు నిర్ణయించనున్నారు. వారు ఆధరిస్తే భవిష్యత్తులో రాష్టానకి ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రు పదవిలో కూర్చుంటారు?లేదంటే అదే జర్నలిస్టుగా జీవితాన్ని కొనసాగిస్తారు? ఏం జరుగుతుందో కాలమే సమాధానం చెప్పనుంది.



## ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అన్యువల్ డే

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ , మార్చి2(ప్రజా కలం )

హయత్ నగర్ డివిజన్ లో ని హుడా సాయి కాలనీలో ఉన్నటువంటి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు ఆటోనగర్ లోని కర్నాటి గార్డెన్ లో ఏర్పాటుచేసిన స్కూల్ అన్యువల్ డే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు పిల్లలకు కేవలం చదువు పైనే కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,

అదేవిధంగా మన పండుగలకు ఉన్న విశిష్టతను తెలియజేస్తూ ఎన్నో సాంస్కృతి సాంప్రదాయాల కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నానని, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారు గత రెండు నెలల క్రితం నిర్వహించిన స్పేస్ సైన్స్ ఎక్సపో లో తానే స్వయంగా పాల్గొనడం జరిగిందని, నేటి తరం పిల్లలకు ప్రాక్టికల్ నాలెడ్జ్ తో పాటు ఎ ఐ టెక్నాలజీ తప్పనిసరిగా అవసరమని పిల్లలకు చిన్నతనం నుండి ప్రాక్టికల్ నాలెడ్జ్ అందిస్తున్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సంస్థ సభ్యులను వారు అభినందించడం జరిగింది. ప్రతి స్కూల్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని వారు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఆకాష్ , డైరెక్టర్ సాంబశివ , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , డివిజన్ అధ్యక్షులు గంగాని శీను , అధ్యక్షురాలు పార్వతి గ స్కూల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చదువుతో పాటు విహార యాత్రతో జ్ఞానం

ఇబ్రహీంపట్నం, మార్చి2(ప్రజా కలం ):

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఆదివారం రోజు విహార యాత్రకు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు విలాసలు, వినోదాలు అవసరమని ఎటువంటి వాటికీ అలవాటు పడొద్దు, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు నేర్పి తెలంగాణ రాష్టంలో చూడదగ్గ ప్రదేశాలు పాఠ్య పుస్తకాలలోనే కాకుండా నేరుగా చూపిస్తే పిల్లల మెదడు చురుగ్గా పనిచేసి తొందరగా నేర్చుకుంటారని, పిల్లలను ఎప్పుడు చదువు మీదనే కాకుండా ఇలాంటి విహార యాత్రకు వెళితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాల్లు విద్యార్థిని, విద్యార్థులు ఆనంద వ్యక్తం చేశారు.






# అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్ పట్టివేత

మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వెల్లడి

మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 02 (ప్రజా కలం) మల్లాపూర్ మండలంలోని సాతారం నుండి ఒక ఇసుక ట్రాక్టర్ అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుకను తన ట్రాక్టర్ పై మెట్ పల్లికి తరలిస్తుండగా, వేంపేట శివారులో ట్రాక్టర్లు ఆపి రెవెన్యూ సిబ్బందితో పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు డ్రైవరు రాంబాబు, ట్రాక్టర్ యజమాని రోహితులపై కేసు నమోదు చేసి వారిని కోర్టుకు పంపించి ఇసుక ట్రాక్టర్ పై చర్యలకు ఎమ్మార్వో పంపించామని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 02 (ప్రజా కలం) వేంపేట గ్రామ శివారులోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోరుట్ల మండలం ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి (65)దుర్మరణం పాలన



సంఘటన చోటుచేసుకుంది. మెట్ పల్లి పోలీసుల కథనం ప్రకారం ఆర్టీసీ బస్ డ్రైవర్ అతివేగంగా అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి నర్సారెడ్డి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో నర్సరెడ్డి ఎగిరిపడి బస్సు టైర్ కింద పడడంతో తల పగిలి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో నర్సారెడ్డి భార్య అనసూయ కూడా తీవ్ర గాయాలు కావడంతో మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఆమెను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ గుర్రం రాకేశ్ ప్రమాదం జరిగిన అనంతరం అక్కడి నుండి పారిపోగా కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. కాగా నర్సారెడ్డికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

# మెట్ పల్లి లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు..

### శ్రీపాదరావు ఆశయాల సాధనకు కృషి.
### పేదల, బడుగు వర్గాల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన శ్రీపాద రావు
### మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్ పల్లి: ప్రతినిధి మార్చి02 (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతిని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణ కేంద్రంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఏపీ శాసనసభ స్పీకర్ గా పని చేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల నాయకునిగా, అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కూన గోవర్ధన్ పేర్కొన్నారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మాజీ సర్పంచ్ &మాజీ ఎంపీటీసీ బుడుత సుదర్శన్,కల్లెడ గంగాధర్,యండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,రాకేష్,రాజు ,కూన సాయితేజ,వినీత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు జయంతి



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి02 (ప్రజా కలం)దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

జువ్వాడి భవన్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఆ పదవికి వన్నెతెచ్చిన నాయకులు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి అందించిన సేవలు కూడా కొనియాడదగినవని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొక్కు పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతులరాజారెడ్డి,నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు శ్రీపాద రావు

## -ఘనంగా శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు



**పెద్దపల్లి,మార్చి02: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు అజాత శత్రవు స్వర్గీయ శ్రీపాద రావు అని పట్టణ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషనవేన సురేష్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అపట్టణం లోని జెండా చౌరస్తాలో వద్ద ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ అద్యక్షుడ భూషనవేణ సురేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకురి అవినాష్,టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రటరీ భూషనవేణ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్గా పనిచేశారన్నారు.

సర్పంచ్ స్థాయి నుండి అంచెలం చెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా,శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా పేరుగాంచారన్నారు. మంథని నియోజకవర్గంలో రోడ్లు,మంచినీటి సౌకర్యం,కాళేశ్వరం దేవాలయానికి రోడ్డు మార్గం అభివృద్ధి చేశారని తెలిపారు. శ్రీధర్ బాబు కృషిని ప్రశంసించిన నాయకులు శ్రీపాదరావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ప్రశంసించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించి సాగు, తాగునీటి కొరత తీర్చారని కొనియాడారు. శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్,ఎరుకల రమేష్,నెత్తెట్ల కుమార్ యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తుల మనోహర్‌రావు,కాంగ్రెస్ నాయకులు కొండి సతీష్, తూముల శ్రీనివాస్, దేవరకొండ రాజు,బొడ్డుపల్లి సంపత్,జడల సురేందర్,సంతోష్, కళ్యాణ్,నదీమ్,తిరుమల్ రావు,రేగుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అడుగంటుతున్న భూగర్భ జలాలు, ఎండుతున్న పంట పొలాలు

## ఎల్లంపల్లి కాలువ ద్వారా నీటిని విడుదల చేయండి - రైతుల వేడుకోలు



రుద్రంగి, మార్చి 02, ( ప్రజాకలం ప్రతినిధి)

వేసవి కాలం ప్రారంభంలోనే భూగర్భ జలాలు అడుగంటి వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. చేతికి వచ్చిన పంట ఎండిపోవడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల రైతులు లబోదిబోమంటున్నారు. అప్పు సప్పు చేసి వ్యయానికి ఖర్చు పెడితే పెట్టుబడి కూడ వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈ సంవత్సరం వర్షాలు సైతం తగినంత కురియకపోవడంతో పాటు ఎల్లంపల్లి కాలువకు నీటిని విడుదల చేయకపోవడంతో భుగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. సకాలంలో నీటిని విడుదల చేయకుంటే ఇంకో 15 రోజుల వరకు మిగిత వరి పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికైన అధికారులు స్పందించి ఎల్లంపల్లి కాలువ ద్వారా నాగారం చెరువు, అచ్చయ్యకుంట చెరువులలోకి నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

### రుద్రంగి: ఎల్లంపల్లి కాలువ ద్వారా నీటిని విడుదల చేయండి

**మారంపల్లి పోచయ్య, రైతు, రుద్రంగి**



ఈ సంవత్సరం వానాలు కూడ సరిగా పడలేవు, ఎల్లంపల్లి నీటిని విడుదల చేయడంలేదు. దానికి తోడు కలికొట సూరమ్మ చెరువులో నీటిని తీసివేయడంతో బోర్లల్లో నీరు లేకుండా పోయింది. పంట చేతికి వచ్చే సమయంలో ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితి అందరి రైతులకు ఉంది, పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు, దయచేసి ఎల్లంపల్లి కాలువ ద్వారా నీటితో నాగారం చెరువును నింపండి.



# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

మెట్ పల్లి: ప్రతినిధి మార్చి02 (ప్రజా కలం)కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ.షాకీర్ సిద్ధిఖీ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీ పాదరావు 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 12వ వార్డులో కేక్ కట్ చేసి, పలు ఆస్పత్రులలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాకిర్ సిద్ధిఖీ మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. వారి ఆశయాలు కొనసాగిస్తూ వారి తనయులు శ్రీధర్ బాబు ప్రస్తుత మంత్రి కూడా మన రాష్ట్రానికి అనేక సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్, హనుమంతు, జావేద్, శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల మార్చ్ 02 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ వెల్లడించారు.

# క్రికెట్ టోర్నీ విజేత లోత్తునూర్

గొల్లపెల్లి మార్చి 02 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో గత నెల రోజులుగా క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా సాగింది. ఈ క్రికెట్ టోర్నీలో మొత్తం 50 జట్లు పాల్గొనగా ఆదివారం రోజు లోత్తునూర్, ముత్తునూర్ పైనల్



మ్యాచ్ జరిగింది ఈ పైనల్ మ్యాచ్ లో మూడు పరుగుల తేడా తో లోత్తునూర్ విజేతగా నిలవగా రన్నర్ గా ముత్తునూర్ నిలిచింది విజేతలుగా గెలిచిన లోత్తునూర్ జట్టు కు ట్రోఫీ తో పాటు పదిహేను వేల నగదును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి దాత ఆకుల సుమన్ తో అందజేయగా రన్నర్ ముత్తునూర్ జట్టు కు ట్రోఫీ తో పాటు ఏడు వేల రూపాయలు నగదును దాత అంకతి వెంకటేశ్ అందజేశారు. ఈ టోర్నీలో మొత్తం ట్రోఫిలతోపాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లు జగిత్యాల పార్థ హాస్పిటల్ డా.అంకం లక్ష్మణ్ అందజేశారు. ఈ క్రికెట్ టోర్నీ లో అంపైర్లు గా పొన్నం స్వామి, దేవేందర్ ,రాజు లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటుకుల కొండయ్య, రివెళ్ళ సత్తన్న,కొండ వెంకన్న, రాజేశ్వర్ రావు గోళ్ల శేఖర్ ,సామల మల్లేష్ అంకం రాకేష్ చిరుత తిరుపతి,శ్రీనివాస్ అర్గనైజర్లు ధరి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకులు అందజేత




మెట్ పల్లి: ప్రతినిధి మార్చి02 (ప్రజా కలం) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మనల అశోక్ దుబాయ్ లో గత మూడు నెలల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించగా అతనికి ముగ్గురు అడ పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్సై రాజు చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా నిరుపేదలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారికి నిత్యం సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు.

# పదవి విరమణ ఉద్యోగికి సన్మానం

మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 02 15 వార్డు పద్మశాలి సేవా సంఘ సభ్యుడు భీమనాతి ప్రభాకర్ మెట్ పల్లి ఆర్టీసీ బస్ డిపోలో ఉద్యోగిగా 38 సంవత్సరాలు పూర్తి చేసుకుని గత నెలలో రిటైర్మెంట్ అయిన సందర్భంగా సంఘ అధ్యక్షులు బేతు లక్ష్మణ్, వార్డు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.



## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గోవర్ధన శాస్త్రి

పెద్దపల్లి,మార్చి 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ముల్కల గోవర్ధన శాస్త్రి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా గోవర్ధనశాస్త్రి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి,జిల్లా అధ్యక్షుడు బీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయేకాలంలో విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని గోవర్ధనశాస్త్రి తెలిపారు.



## పెద్దపల్లి ఉపాధ్యాయుడి అద్భుత ప్రతిభ

### -రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో కాంస్య పతకం

### -జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



పెద్దపల్లి,మార్చి 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఫిబ్రవరి 23న హైదరాబాద్ లోని జింకనా మైదానం లో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ 200 మీటర్ ల పరుగు పందెం లో పెద్దపల్లి జిల్లా కు చెందిన హిందీ ఉపాధ్యాయులు ఎం.కిషోర్ కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 28న ధర్మశాలలో జరిగే జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొననున్నట్లు కోచ్ మహేందర్ రెడ్డి పేర్కొంటూ అభినందించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వృత్తి రీత్యా కరీంనగర్ లో ఉంటున్న స్వంత జిల్లా పెద్దపల్లి అని.పోటిల్లో సైతం పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.జాతీయ స్థాయి పోటిల్లో బంగారు పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేసారు.దింతో పాటు పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్,పెన్సిల్ ఆర్ట్స్,స్పోర్ట్స్ లలో సమయం ఉన్నపుడు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## అసెంబ్లీ స్పీకర్ గా శాసనసభకు వన్నె తెచ్చిన శ్రీపాద

### -ఎంపీడీవో ఎ.పూర్ణచందర్

కాల్వశ్రీరాంపూర్,మార్చి02:(ప్రజాకలం ప్రతినిధి) శ్రీపాద రావు అసెంబ్లీ స్పీకర్ గా శాసనసభకు వన్నెతెచ్చారని రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు మరువలేవని ఎంపీడీవో ఏ.పూర్ణచందర్ కొనియాడారు.ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 88 వ



జయంతిని పురస్కరించుకొని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పూర్ణచందర్ మాట్లాడుతూ..కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్గా పనిచేశారన్నారు.సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి,శాసనసభ్యుడిగా,శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు.రాష్ట్రానికి ఎనలేని సేవచేశారని గుర్తు చేశారు.రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరుగాంచారన్నారు.ఎంపీడీవో పూర్ణ చందర్ తో పాటు మండల పర్యవేక్షకులు జి.శ్రీధర్,సీనియర్ సహాయకులు రంగు రవి,మరియు లక్ష్మణ్,సతీష్,సంపత్,మమత,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి

రాయికల్ మార్చి 02 (ప్రజా కలం ప్రతినిధి) గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ డాక్టర్ తురగ రాజారెడ్డి అన్నారు రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం హైదరాబాద్ కు ఎం ఎన్ సి కంపెనీ, ఏనుగు దయానంద రెడ్డి (వసంత టూల్స్ క్రాఫ్ట్ కంపెనీ) ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు మెగా జాబ్ మేళా నిర్వహించారు .. పలు గ్రామాల నుంచి సుమారు 50 మంది మహిళ అభ్యర్థులు పాల్గొనగా ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు.. ఎంపికైన వారికి వేతనంతో పాటు ఉచిత వసతి రవాణా ఉంటుందని ప్రతి నిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు యువంగ్ చెయిన్ (నిక్), వీరా,ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నిర్వాహకులు ,తుమ్మల సదాశివరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బాలే శేఖర్,నాయకులు గండ్ర అచ్యుతరావు,తోపారపు రవి, వీరబత్తిని శంకర్, ఎలిగేటి రామకృష్ణ, బాలే నిఖిల్ , తదితరులు ఉన్నారు






## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### -మాజీ కార్పొరేటర్,ఐ ఎన్ టి యు సి ఆర్జి 2 ఉపాధ్యక్షులు శంకర్ నాయక్

8 ఇంక్లైన్ కాలనీ,మార్చి02:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సకలజనులకు రక్షణగా పని చేస్తుందని మాజీ కార్పొరేటర్,ఐ ఎన్ టి యు సి ఆర్ జి టు ఉపాధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్ అన్నారు,పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీలో,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో,శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు,భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,రాసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు,అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దళిత బహుజనులకు స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అన్నారు,భారత రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా రాజ్యాంగ రక్షణ కోసం తద్వారా ప్రజలకు అండగా ఉండేందుకు కృషి చేస్తున్నారన్నారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఆలయ ఫౌండేషన్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్,జిల్లా నాయకులు మేకల సురేష్,బూడిద సంపత్,బొచ్చు శంకర్,వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ తిరుపతి,కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారపల్లి రాజు రెడ్డి,పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ చొప్పదండి దుర్గ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ 8 ఇంక్లైన్ కాలనీ పట్టణ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ వీరారెడ్డి,ఐఎన్టియుసి సెంట్రల్ సెక్రటరీ నాచగోని దశరథం గౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హరిహర,గనిగంటి కుమార్,రాములు,బండి అవినాష్,మాజీ సర్పంచ్ వార్డు సదానందం,కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మార్చి02:(ప్రజాకలం ప్రతినిధి)మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తోకలిసి పాల్గొన్నారు.దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని,ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు.న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని,నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు.మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని,అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివైస్ ఓ సురేష్,డీఈఓ మాధవి,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్...

### - పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డి మార్చ్ 2 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ భుంగారి రాములు తమ్ముడు చంద్రశేఖర్ వివాహానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై అక్షింతలు చల్లి నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.... ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ భూమిగారి రాములు తమ్ముడు చంద్రశేఖర్ వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### -జీరెడ్డి అనూష-మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఎండపల్లి, మార్చి 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామం లో యాదవ సంఘం ఆధ్వర్యం లో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జీరెడ్డి అనూష- మహేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యం లో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జీరెడ్డి అనూష- మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శ్రీ మల్లికార్జున స్వామి కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉండాలని పైడిపల్లి యాదవ సంఘం సభ్యులు తెలిపారు.

## స్ఫూర్తి ఆశ్రమానికి కన్నం కుటుంబ సభ్యుల సహకారం

పెద్దపల్లి,మార్చి 02:(ప్రజాకలం ప్రతినిధి)

కన్నం లింగయ్య-లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని




స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమానికి సహకారం అందించారు.డాక్టర్ కన్నం ఆనందరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో 50 కిలోల బియ్యం వితరణ చేశారు.కన్నం లక్ష్మి సేవలను కొనియాడుతూ దేశ స్వేచ్ఛ సంపాదకుడు పల్లె శాంతిరాజ్ తన వంతుగా ఆశ్రమానికి నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్నం లక్ష్మి కుటుంబ సభ్యులు జెస్సీ,రమ,డాక్టర్ అలేఖ్య,అఖిల,యజ్ఞ దేవ్,మిత్రదేవ్ లు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అవార్డులు

### -చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞశర్మ

### -ఆకట్టుకున్న బిందు మాధవి, భావన కూచిపూడి నృత్యం

కూకట్ పల్లి, మార్చి 02, ప్రజా కలం ప్రతినిధి:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడి నృత్య కళా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆదివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. నగరంలోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో కళాకర్ తెలుగు టీవీ, శివనంది అవార్డ్స్ 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ




కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నృత్య పోటీలలో హైదర్ నగర్ లోని రుహాని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో బిందు మాధవి, భావనల తోపాటు పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు దైవజ్ఞ శర్మ అవార్డులు ప్రధానం చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రుహానా కూచిపూడి నృత్య అకాడమీ బృందాన్ని ఆయన ఆశీర్వదించారు.

## కొరదాల పుల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మహేందర్ నాయక్

కూకట్ పల్లి, మార్చి 02, ప్రజా కలం ప్రతినిధి:

ఇటీవల మృతి చెందిన కొరదాల పుల్లమ్మ పెద్దకర్మ సందర్భంగా సాయిబాబానగర్ లోని నివాసంలో ఆమె చిత్రపటానికి ఆదివారం దీనబంధుకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.



పుల్లమ్మ తనయుడైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద విద్యాసంస్థల అధినేత డాక్టర్ కొరదాల నరేష్ ను ఈ సందర్భంగా మహేందర్ నాయక్ పరామర్శించి సానుభూతి తెలిపారు. పుల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మహేందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్థానికులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త




నాగోల్, మార్చి2(ప్రజా కలం ):

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నభూతో నా భవిష్యత్ అన్నట్లుగా సుమారు 10,000 మంది మహిళలు పాల్గొని ఎంతో ఆనందించారు. ఇలాంటి కార్యక్రమము వేము ఎప్పుడు చూడలేదని, ఉచిత తంబోల ఆరు రౌండ్స్ గోల్డ్ రౌండ్, సిల్వర్ రౌండ్ ఎలక్ట్రానిక్స్ రౌండ్ ఫర్నిచర్ రౌండ్స్, క్యాస డెకూర్, టూ వీలర్ రౌండ్

లలో మరియు 108 లక్కీ డిప్స్ లో ఏదో ఒక గిఫ్ట్ పట్టుకెళ్ళలనే సంకల్పంతో వచ్చామని చాల చాల ఆనందంగా ఉందని అక్కడికి వచ్చిన మహిళలందరూ అనుకుంటున్నారు. అందరూ పసందైన భోజనం ఆరగించామని, ఇంత మంది మహిళలకు చక్కని సౌకర్యాలు పొందు పరిచారని, ఏసీ హాల్ లో రాత్రి వరకు ఎలాంటి అలసట లేకుండా గడిపామని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. కొంత మంది మహిళలు ఐ వి ఎఫ్ లో చేరాలి, మా ఏరియాలో డివిజన్ పెట్టాలి అంటే ఎవరినీ సంప్రదించాలి అని ఐ వి ఎఫ్ బ్యాడ్జీ కట్టుకున్న మెంబర్ లను అడిగి వారి యొక్క సందేహాలను తీర్చుకున్నారు. ప్రతి మహిళ వచ్చే సంవత్సరం వరకు నేనూ ఐ వి ఎఫ్ మహిళా గా వస్తాను అనడం మాకు ఆనందం కలిగించిందని ఇది ఒక మహిళా ప్రభంజనం అదే ఐ వి ఎఫ్ మహిళా శంఖారావం అని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ జస్టిస్ హైకోర్టు ఫర్ ది తెలంగాణ స్టేట్ ఆఫ్ హైదరాబాద్ సురపల్లి నందా ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగిస్తూ ఇంతమంది జనం రావడం నేను ఎప్పుడూ చూడలేదని, ఆమె చాలా ఆనందించి మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాజకీయ భాగస్వామ్యం చాలా విస్తృతమైన పదం, దీని అర్థం కూడా చాలా విస్తృతమైనదని భాగస్వామ్యం అంటే ఓటు హక్కుకి పరిమితం కాదు, అన్నింటికీ సంబంధించింది, అంటే నిర్ణయం తీసుకోవడం రాజకీయ క్రియాశీలత రాజకీయ స్పృహ మొదలైనవి, భారత దేశంలోని మహిళలు ఓటింగ్ లో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల లోనూ దిగువ స్థాయిలలో పురుషుల కంటే ఎక్కువ పోటీ చేస్తారు. రాజకీయ క్రియాశీలత ఓటింగ్ రంగాలలో మహిళల రాజకీయ భాగస్వామ్యం బలంగా ఉంటుంది. రాజకీయాల్లో లింగ అసమానతలను రూపుమాప డానికి భారత ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ స్థానాలలో మహిళల కోసం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేసిందని ఆమె అన్నారు. మహిళలు రాజకీయ రంగంలో రాణిస్తూ, మంచి మంచి పదవులు స్వీకరించాలని ఆమె మహిళలకు బోధించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ వైస్ చైర్మన్, పూర్వపు టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ ప్రసంగిస్తూ. నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ ఉద్యోగాలు చేస్తూ పురుషుల పరిమితమైన విజయాన్ని సైతం తగ్గించు కుంటున్నారని, పూర్తి ఆర్థిక స్వేచ్ఛను అనుభవిస్తున్నారని, ఆధునిక కాలంలో ఆడది అబల కాదు సభల అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలరని, నేడు నిరూపించు కుంటున్నారని, అయితే స్త్రీ సాధికారత వల్ల గృహిణి పాత్ర మాత్రం కాస్త తక్కువైందని, పిల్లలకు, తల్లి శిక్షణ కొరబడిందని, స్త్రీ ఆర్థిక స్వేచ్ఛ దుర్వినియోగం వల్ల కుటుంబ వ్యవస్థ కాస్త బలహీన పడిందని, ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ ప్రెసిడెంట్ అశోక్ అగర్వాల్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళలు రాజకీయ రంగాలలో రాణిస్తున్నారని, ఉదాహరణకు న్యూఢిల్లీ శాఖ కన్వీనర్ గా ఉన్న గీత గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా కావడం చాలా అభినందనీయమని, అదే కోవలో తెలంగాణలో రాష్ట్రంలో కూడా మహిళలు ముఖ్యమంత్రి స్థాయికి ఎదగాలని, ఆయన ఆశీస్సులు అందజేశారు. మరో ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ సలహా కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గా వివిధ ఐ వి ఎఫ్ మహిళా కమిటీలలో, డివిజన్ లలో చేరిన వారికి రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మహిళా కమిటీ వారు అపాయింట్మెంట్స్ ఇచ్చి శాలువాతో గౌరవించి ఐ వి ఎఫ్ కృషికి పాటుపడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్స్ & యాంకర్స్ ఎస్ ఎస్ కపుల్, కవిరాజు కపుల్, ఆక్ట్రెస్ సంధ్య జానక్, డైరెక్టర్ డా.

రమ్య శ్రీ, లక్ష్మీ వర్మ, చంచల్ శర్మ , యాక్ట్రెస్లి సన , మిస్ తెలంగాణా సుప్రజా రెడ్డి తదితరులు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐ వి ఎఫ్ చీఫ్ అడ్వైజర్ ముత్యాల సత్తయ్య, ఐ వి ఎఫ్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంటు కక్కిరాల రమేష్, ఐ వి ఎఫ్ సెంట్రల్ ఈసీ మెంబర్లు గట్టు మహేష్ , జి.చంద్రయ్య , మహిళా చైర్ పర్సన్ ఉప్పల స్వప్న , అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి , ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి మంజుల , కోశాధికారి సేగు నలిని కుమారి, అడ్వైసర్ కలకొండ మనిమాల , ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి కొడిపాకా నారాయణ గుప్త , అధనపు ప్రధాన కార్యదర్శి శ్రీ కటకం శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలా శ్రీధర్, ఐవీఫ్ ప్యాట్రాన్ కాచం కృష్ణమూర్తి గుప్త, రాష్ట్ర సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు, రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బొనగిరి శ్రీనివాస్, స్టేట్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ తాళ్ళ పల్లి రాము, ఐ వి ఎఫ్ తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ కోటగిరి శ్రీధర్ గుప్తా ,రాష్ట్ర యూత్ విభాగం ప్రెసిడెంట్ కట్టా రవికుమార్ గుప్త , జనరల్ సెక్రటరీ రోంపల్లి సంతోష్ కుమార్ , కోశాధికారి వాస రాజేంద్రప్రసాద్, పోతుగంటి ప్రవీణ్, సుంకు లక్మి నారాయణ, శ్రీ వేంకటేశ్వర బాబు నియోజకవర్గ, డివిజన్ ల కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, ఐవిఫ్ సభ్యులు. ఆర్యవైశ్య ప్రముఖులు బిగాల గణేష్ గుప్త మాజీ అర్బన్ నిజామాబాద్, మొగుళ్లపల్లి ఉపేందర్ సెన్సార్ బోర్డు మెంబర్, శ్రీ గౌరీ శెట్టి ప్రభాకర్ , పోలా విజయ్ కుమార్ రిటైర్డ్ ఎస్పి సి ఐ డి , కర్నాటి విజయ్ కుమార్ గుప్త , ఎం ఎల్ ఆర్ గుప్తా , ఎల్ వి కుమార్ , మల్లికార్జున గుప్తా గారి, రామకృష్ణ టంగుటూరి , వాసవి సేవ కేంద్రం అధ్యక్షుడు శ్రీ రమేష్ గుప్త గారు, కొత్తపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసు , జగినీ ఫర్నిచర్ శ్రీనివాస్ & జగినీ రమేష్, కూర నాగరాజు ఆర్యవైశ్య సంఘాల నాయకులు, నాయకామణులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...

ఎల్లారెడ్డి మార్చ్ 2 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘానికి



నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విద్యా రవికుమార్ ను ఆదివారం రాత్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పద్మశాలి సంఘ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షెకావత్ అలీ, పోసానిపల్లి లింగం, ముజిబ్ తదితరులున్నారు...

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్

ఎల్లారెడ్డి మార్చ్ 2 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన బెగరి లక్ష్మీ శుక్రవారం రోజు ప్రమాదవ శాత్తు హైదరాబాద్ లో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల సంతోష్ కుమార్ ఆదివారం గ్రామానికి వెళ్లి బెగరి లక్ష్మీ కుటుంబానికి మనోధైర్యం




కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్, ప్రకాష్, దేవరాజ్, మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం, గౌతమ్, విట్టల్, రమేష్, శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన బండి రమేష్

కూకట్ పల్లి, మార్చి 02, ప్రజా కలం ప్రతినిధి:

మూసాపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అక్కలదేవ్ గోపాల్ యాదవ్ మల్లమ్మ కూతురు వివాహం ఆదివారం మూసాపేట ఆంజనేయ నగర్ లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వారిని



సుఖసంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మారుతీ నగర్ లో విజయ క్లినిక్ ఘనంగా ప్రారంభం

కొత్తపేట, మార్చి2(ప్రజా కలం )

కొత్తపేట న్యూ మారుతీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ క్లినిక్ ని కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ.. నూతనంగా క్లినిక్ ని ప్రారంభించిన డాక్టర్ నరేష్ ని అభినందించారు. మంచి సేవలతో కాలనీ ప్రజలకి 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని కోరారు. అనంతరం డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. అన్ని వేళల ప్రజలకి అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తానని తెలిపారు.

అన్ని రకాల జనరల్ ఒ పి సర్వీసెస్ తక్కువ ధరలకే స్థానిక ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవం లో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించి బి. పి, షుగర్ పరీక్షలను ఉచితంగా అందించామని దానిలో భాగంగా కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నాయిని యాదిగిరి నోరు అదుపులో పెట్టుకో

### నర్సారెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

గజ్వేల్:02 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

కాంగ్రెస్ పార్టీ నాయకులపై అభియోగాలు మోపి పార్టీలో విభేదాలు సృష్టిస్తే సహించేది లేదని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయిని యాదగిరిని టిడిపి నుండి తన్ని తరిమేస్తే కాంగ్రెస్ పార్టీలో రాజకీయ బిక్ష పెట్టిన డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదన్నారు. రాజకీయ లబ్ధి, నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతున్న నాయిని యాదగిరి, మద్దూరి మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త లాంటి వ్యక్తులకు పదవులు కట్టబెట్టిన నర్సారెడ్డిని విమర్శించడం తగదని హితవు పలికారు.

కనీసం కౌన్సిలర్ గా గెలవని నాయిని యాదగిరి గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సృష్టిస్తూ పక్క పార్టీల వైపు చూస్తుండడంతో ఆయనను పక్కన పెట్టినట్లు స్పష్టం చేశారు. వంద ఎకరాల వంశపారంపర్య ఆస్తులను కాంగ్రెస్ పార్టీ కోసం నర్సారెడ్డి ఖర్చు చేయగా, పది ఏళ్ల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత నాయకులు ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు. టిడిపి పార్టీతో ఆటలాడిన ఈ నేతలు ప్రస్తుతం పార్టీలో కోవర్టులుగా పనిచేస్తూ చిచ్చు పెడుతున్నట్లు తెలిపారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో నాయిని యాదగిరి ఆడిన రాజకీయ క్రీడ పార్టీని భ్రష్టు పట్టించగా, ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే ఎవరిని ఎదగనీయకుండా, అణగద్రొక్కినట్లు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి వెన్నుపోటు పొడుస్తూ మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు విమర్శించారు. గత పది ఏళ్ల కాలంలో నాయిని యాదగిరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తెచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా నామినేటెడ్ పోస్టులను డబ్బులకు అమ్ముకుంటున్నట్లు చేస్తున్న దుష్ప్రచారం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎక్కడైనా తాము ప్రమాణానికి సిద్ధమని ప్రకటించారు. కేవలం గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసమే నాయిని యాదగిరి కొత్త నాటకానికి తెర లేపగా, ఓసి కేటగిరిలో ఆయన ఆ పదవిని ఎలా ఆశిస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ద్వారా పదవులు పొంది నాయకులుగా చలామణి అవుతున్న పలువురు నేతలు పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, లింగారావు, కిష్టాగౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త , సీనియర్ నాయకులు న్యాయవాది సాజిద్ బేగ్, సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వహీద్, సమీర్, జంగం రమేష్ గౌడ్, గుంటుకు శ్రీను, వంటరి కొండల్ రెడ్డి, శివారెడ్డి, నీల శ్రీనివాస్, అంజద్, గోపాల్ రెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, ఈదుగాని శివులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే బాలాపూర్ ప్రభుత్వ పాఠశాల బాత్రూంలు చూస్తే దారుణం

**పదవిలో ఉన్నప్పుడే మేయర్ ఏం చేయలేకపోయారు ఇప్పుడేం చేస్తారు**

**బాత్రూంలో దారుణమైన పరిస్థితులు విద్యార్థులు ఇబ్బందులు**

**విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బాత్రూం ఏర్పాటు చేయాలి**

**బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి**

మహేశ్వరం, మర్చి 02, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం పాఠశాలలో బాత్రూంలో చూస్తే దారుణంగా ఉన్నాయని పేరుకే గొప్ప బాలాపూర్ అని విద్యార్థుల సమస్యలు తీర్చలేని పరిస్థితిలో అధికారులు నాయకులు ఉన్నారని బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పదవి లేకున్నా బాధ్యత మరువము అనడం చాలా విడ్డూరంగా ఉందని గత 19 సంవత్సరాలుగా ఒక బాధ్యతలో మీ కుటుంబం ఉండి ఏమీ చేయలేక పోయారని అన్నారు.



బాలాపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాల మీయొక్క నివాసానికి పక్కనే ఉంటుంది, పదవిలో ఉన్నప్పుడు మీ పక్కనే ఉన్న పాఠశాల యొక్క మరుగుదొడ్లు అవుట్లెట్ నిర్మాణము చేయలేకపోయారని పదవి ఉన్నప్పుడే మీ బాధ్యతని మర్చిపోయారు, మీకు పదవి ఉన్నా పదవి లేకున్నా ప్రజల యొక్క అవసరాలు తీర్చలేరని బంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే బాత్రూం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు అధికారులకు నాయకులకు పట్టవా నేను ప్రశ్నించారు.

# నా దగ్గర అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్నాయి





**నేను ఎలాంటి ఫేక్ డాక్యుమెంటు సృష్టించ లేదు**

**గత 25 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ నా భూమిలో నేను ఉన్న**

**2006 లోనే డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొని భూమి కొన్న**

**కొంత మంది కావాలని కుట్ర చేస్తూ నా భూమి పై కన్నేశారు**

**నేను కోర్టును ఆశ్రయించాను నాకు కోర్టు న్యాయం చేస్తుంది**

**ఇన్ని సంవత్సరాలుగా లేనిది ఇప్పుడు ఎందుకు ఫేక్ డాక్యుమెంట్తో ఎలా వచ్చారు**

**మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన రైతు ఏంఏ సూకుర్**

మహేశ్వరం,మర్చి 02,(ప్రజా కలం )

నేను ఎలాంటి ఫేక్ డాక్యుమెంటు సృష్టించ లేదని నా దగ్గర అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్నాయని మహేశ్వరం గ్రామానికి చెందిన రైతు ఏంఏ సూకుర్ అన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూకూర్ మాట్లాడుతూ నేను 2006 సంవత్సరం సెప్టెంబర్ నెల లో మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం సర్వేనెంబర్ 378 లో 3 ఎకరాల 29 గుంటల భూమి కొనుగోలు చేశాను నా దగ్గర అన్ని లింకు డాక్యుమెంట్లతో సహా అన్ని ఆధారాలు ఉన్నాయని ఎలాంటి ఫోర్జరీ డాక్యుమెంట్ కు నేను పాలు పడలేదని అన్నారు.కొంత మంది కావాలని నా భూమి పై కన్నేసి నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఆర్థిక బలం అంగ బలం ఉందని నన్ను బెదిరించి భూమిని స్వాధీనం చేసుకోవాలని కొందరు కుట్ర చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా నేను వ్యవసాయం చేసుకుంటూ ఇదే భూమిని నమ్ముకొని రైతుగా బ్రతుకుతున్నానని ఇన్ని సంవత్సరాలు లేనిది ఇప్పుడు నా భూమి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. నేను భూమి కొనేముందు న్యూస్ పేపర్ లో పబ్లిక్ నోటీస్ కూడా ఇవ్వడం జరిగిందని నోటీసు ఇచ్చిన నెలరోజుల తర్వాత భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నా భూమి అంటూ ఇప్పుడు వచ్చినవారు నేను నోటీసు ఇచ్చినప్పుడు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. సంవత్సరంగా నా భూములను వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్నారని ఇప్పుడు కొందరు కావాలని కుట్ర చేస్తూ నా భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు.నేను కోర్టుని నమ్ముకున్నానని కోర్టు ద్వారా నాకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. నేను మహేశ్వరం గ్రామానికి చెందిన సామాన్య రైతునని నాపై కుట్రలు చేసి బెదిరించిన భూమిని తీసుకోవడానికి లేనిపోని కుట్రలు చేస్తూ నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా వారికి గుర్తుకురాని భూమి ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని ఒరిజినల్ డాక్యుమెంట్తో కోర్టుని సంప్రదించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కావలి జంగయ్య . గద్ద గూటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక వర్గం మెప్పు కోసం పరీక్షా సమయాన్ని సైతం మార్చేసిన రేవంత్ సర్కార్ - అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, మర్చి 02,(ప్రజా కలం)


అందెల శ్రీరాములు యాదవ్

రంజాన్ మాసం వేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు పని వేళల్లో వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే కాగా ఈరోజు తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 6వ తేదీ నుండి జరునున్న 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయాన్ని మారుస్తున్నట్లు ఉదయం నిర్వహించాల్సిన పరీక్షలు మధ్యాహ్నం 12:15 పీఎం గంటల నుండి 3:15 పీఎం గంటల వరకు నిర్వహిస్తామని ఉత్తర్వులు జారీ చేయడంపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందులో శ్రీరాములు యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు స్పందిస్తూ కేవలం ఒక వర్గం మెప్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షా సమయాన్ని కూడా మార్చేయడం బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చు అని, ఏ రాష్ట్రంలోనైనా, ఎక్కడైనా విద్యార్థులకు పరీక్షలు ఉదయాన్నే నిర్వహిస్తారని, కానీ అందుకు భిన్నంగా మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ ప్రభుత్వ పాఠశాలలో హిందూ విద్యార్థులే అధికంగా ఉంటారని కేవలం ఒక్కరిద్దరి విద్యార్థుల కోసం మెజారిటీ హిందూ విద్యార్థులు మండుటెండలో పాఠశాలకి రాడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. వెంటనే రేవంత్ సర్కార్ ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉదయాన్నే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే రూ.76కోట్లపైగా రుణాలు మాఫీ
- భవిష్యత్ లోనూ రైతులకు అండగా ఉంటాం లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మర్చి 02, (ప్రజా కలం)





ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రైతుల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మండలంలో 3530 రైతులకు రూ.25 కోట్ల 88 లక్షలు, కందుకూరు మండలంలో 5517 మంది రైతులకు 43 కోట్ల 29 లక్షలు, బాలాపూర్ మండలంలో 7 కోట్ల 38 లక్షల రుణాలు మాఫీ అయినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలో అన్నదాతలకు 76.55 కోట్ల రుణాలు మాఫీ చేశామని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు. టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల ఇంకా ఏవరికైనా కాకుంటే వారి వివరాలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో అందిస్తే బ్యాంకర్లతో మాట్లాడతామని కిచ్చెన్న హామీ ఇచ్చారు.తొలుత రూ. 55కోట్లకుపైగా రుణామాఫీకి ప్రతిపాదనలు వచ్చినా ఆధార్, బ్యాంకు అకౌంట్ కు మధ్య పేర్ల నమోదు తేడాతో వందల మంది రైతుల ఇబ్బందులు గమనించిన రైతుబిడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి అర్హుల లిస్ట్ తీసుకెళ్లారు. వెంటనే అధికారులు, బ్యాంకర్లకు మంత్రివర్యుల సూచనలతో రూ. 20కోట్ల అదనపు రుణాలు మాఫీ జరిగింది. దీంతో అన్నదాతలు కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ పరంగా నష్టపోయిన రైతులను ఆదుకోలేదని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అప్పుల పాలై రైతన్నను ఆదుకునేందుకు రైతు రుణమాఫీ, భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కు, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కర్షకులకు భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## రావిరాల గ్రామంలో రెచ్చిపోయిన దొంగలు

**ఎస్బిఐ ఏటీఎం మిషన్ బద్దలు కొట్టి డబ్బులతో పారిపోయిన దుండగులు**

**బృందాలు ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్న పోలీసులు**

**ఘటన స్థలానికి చేరుకున్న మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు**

మహేశ్వరం, మర్చి 02, (ప్రజా కలం)






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. ఎస్బిఐ ఎటిఎం పగలగొట్టి దుండగులు నగదును తీసుకొని ఎత్తుకెళ్లారు.ఆదివారం తెల్లవారుజామున వచ్చిన దుండగులు ఏటీఎం సీసీ కెమెరాలు సైరన్ ధ్వంసం చేసి గ్యాస్ కట్టర్ ఏం పరాటతో ఏటీఎం మిషన్ బద్దలు కొట్టారు. డబ్బులు తీసుకుని పారిపోయారు కేవలం నాలుగు నిమిషాల్లో పని పూర్తి చేసి డబ్బులతో పరారయ్యారు. ఘటన స్థలానికి చేరుకున్న మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు ఎటిఎం ను పరిశీలించారు. సిసిటివి ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బృందాలు ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నామన్నారు. కాగా రెండు రోజుల క్రితం ఏటీఎంలో 30 లక్షలు పెట్టినట్లు బ్యాక్ మేనేజర్ తెలిపారు.

# పేరుకే బాలాపూర్ ప్రభుత్వ పాఠశాల బాత్రూంలు చూస్తే దారుణం

- పదవిలో ఉన్నప్పుడే మేయర్ ఏం చేయలేకపోయారు ఇప్పుడేం చేస్తారు
- బాత్రూంలో దారుణమైన పరిస్థితులు విద్యార్థులు ఇబ్బందులు
- విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బాత్రూం ఏర్పాటు చేయాలి
- బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

మహేశ్వరం, మర్చి 02, (ప్రజా కలం)


బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం పాఠశాలలో బాత్రూంలో చూస్తే దారుణంగా ఉన్నాయని పేరుకే గొప్ప బాలాపూర్ అని విద్యార్థుల సమస్యలు తీర్చలేని పరిస్థితిలో అధికారులు నాయకులు ఉన్నారని బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పదవి లేకున్నా బాధ్యత మరువము అనడం చాలా విడ్డూరంగా ఉందని గత 19 సంవత్సరాలుగా ఒక బాధ్యతలో మీ కుటుంబం ఉండి ఏమీ చేయలేక పోయారని అన్నారు. బాలాపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాల మీయొక్క నివాసానికి పక్కనే ఉంటుంది, పదవిలో ఉన్నప్పుడు మీ పక్కనే ఉన్న పాఠశాల యొక్క మరుగుదొడ్లు అవుట్లెట్ నిర్మాణము చేయలేకపోయారని పదవి ఉన్నప్పుడే మీ బాధ్యతని మర్చిపోయారు, మీకు పదవి ఉన్నా పదవి లేకున్నా ప్రజల యొక్క అవసరాలు తీర్చలేరని బంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే బాత్రూం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు అధికారులకు నాయకులకు పట్టవా నేను ప్రశ్నించారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బలోపేతం చేయాలి

## :ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్.




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలు ఆదివారం జగద్గిరిగుట్ట- ఆస్ బెస్ట్స్ కాలనీ అడ్డా వద్ద నిర్వహించారు. ఈమహాసభలకు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహా సభలకు జిల్లాలోని అన్ని మండలాల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులుగా పాల్గొని చర్చల్లో ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఏఐటియుసి పోరాట ఫలితంగానే నేను భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారని, నిర్మాణ కార్మికులకు సుమారు 13 రకాల సంబంధించి ప్రభుత్వం నుండి సంక్షేమం పొందవచ్చుని కానీ నేడు బిజెపి మోడీ ప్రభుత్వం సంక్షేమ బోర్డుల ను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు సంఘటితమై ఈనెల 28న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సుమారు 5000 కోట్లు ఉ న్నాయని వాటిని భవనిర్మాణ కార్మికుల కు ఉపయోగిస్తే నెలవారిగా ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వవచ్చున్నారు. అదేవిధంగా భవన నిర్మాణ అర్ధాలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, 6000 పెన్షన్ గా ఇవ్వాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని అడ్డాల్లో మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైఅంశాలను తీర్మా నాలుగా ఈ మహాసభల సందర్భంగా ప్రవేశపెట్టి వాటి అమలు కోసం పోరాటాల నిర్వహించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డుకు కార్మికుల స్వయంగా వచ్చి వేలి ముద్రలు వేసే విధానాన్ని రద్దు కొరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, పరమేశ్వర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సాయిలు, నర్సింగరావు, జంగయ్య, మోహన్ రావు, వెంకటరమణ, సామిల్, ముసలయ్యతో పాటు సుమారు 150 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో వీడ్కోలు సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి మార్చ్ 02, (ప్రజా కలం ప్రతినిధి)

పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థుల



వీడ్కోల సమ్మేళనం ఘనంగా జరిగాయి . విద్యార్థులు మంచి చదువుతోనే ఉ జ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత అని కరస్పాండెంట్ సత్యనారాయణ అన్నారు. అనంతరం విద్యార్థులు సంతోషాలతో, ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారగా ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు నామని భాస్కర్ , ఉపాధ్యాయులు దామోదర్, గణేష్, దయాకర్, అనిత ,అలివేణి ,లలిత ,లత, శిరీష, లక్ష్మి ,నాగలక్ష్మి, నాగావతి, ధనలక్ష్మి, మనిషా, తదితరులు పాల్గొన్నారు.



## మహిమాన్విత మల్లన్న...ప్రజలను సల్లంగ చూడయ్య: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసంధర్బంగా వారు మాట్లాడుతూ... మహిమాన్విత దైవం మల్లన్న దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి, గాజుల రామారం డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే ముక్తి మార్గం

తుర్కపల్లి, మార్చి 02(ప్రజా కలం ప్రతినిధి)

భక్తితోనే ముక్తి సాధ్యమవుతుందని శ్రీ వెంకటేశ్వర శ్రీ రామ శ్రీకృష్ణ దేవస్థానం శ్రీ రామకృష్ణ నందగిరి స్వామి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం



గొల్లగూడెం గ్రామంలో సద్గురు పరమాసంత్ పూజ శ్రీ ఓం చరందాస్ జి స్వామివారి మాతాజీ లలితాంబ గారి విగ్రహ ప్రతి స్థాపన ధ్యాన మందిర పునర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక భక్తులు పాల్గొని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట శ్రీ శంకర నందగిరి స్వామి, మాత జి ఓంకారాశ్రమం బ్రాంచ్ స్థానం భువనగిరి ప్రణవమయి, పూజ, యజ్ఞ విగ్రహ ప్రతిష్టాపకులు శ్రీ దుర్గా ఉపాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, సమన్వయ కర్తలు బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, అడ్వకేట్ బబ్బూరి హరినాథ్ గౌడ్, తుర్కపల్లి మండలం మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, శ్రీ ఓంకార ఆశ్రమ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

తుర్కపల్లి, మార్చి 02(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోడూరి కొమరయ్య ,గంధం నాగరాజు, లింగంపల్లి విజయ్, సంకూరు బాలరాజు, పని గట్ల లక్ష్మణ్, పనిగట్ల సుభాష్, చిలుకూరి రమేష్ ,చింతపండు చంద్రమౌళి, కోడూరి ఆంజనేయులు, సర్వర్ పాషా, భూసాని వెంకటేష్ పాల్గొన్నారు







## జగద్గిరిగుట్ట బస్ డిపో కోసం స్థానికుల పోరాటం - తక్షణ చర్యల కోసం డిమాండ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో పాత బస్ డిపో స్థితిగతులు దయనీయంగా మారాయి. బస్సులను పార్కింగ్ చేసేందుకు తగిన స్థలం లేకపోవడంతో పాటు, రాత్రిపూట వివిధ జిల్లాల నుండి వచ్చే సుమారు 40 బస్సులకు పార్కింగ్ కష్టతరంగా మారింది. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో బస్టాండ్ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దశాబ్ద కాలంగా స్థానిక ప్రజలు హెచ్ఎంటీ స్థలంలో కొత్త బస్ డిపో నిర్మించాలని నిరంతరం డిమాండ్ చేస్తున్నారు. 2017 ఎంపీ ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వివేకానంద కొత్త డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. నూతన బస్ డిపో నిర్మాణానికి సంబంధించి ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఆకుల సతీష్ టీం మరియు జగద్గిరిగుట్ట బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వివరించారు. మినీ తెలంగాణగా పేరొందిన జగద్గిరిగుట్టకు 10 ఎకరాల్లో నూతన బస్ డిపో నిర్మించి ప్రజలకు వాహన సౌకర్యాన్ని అందించాలన్నారు. ఈకార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, ఆంజనేయులు, అమలేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, సుభాష్, లానా, విశాల్, ఫనింద్ర, సంతోష్, శివగౌడ్, ఈశ్వర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## "వైభవంగా యాదాద్రి నృసింహుడి బ్రహ్మోత్సవాలు"



యాదగిరిగుట్ట, మార్చ్ 02 ( ప్రజా కలం ప్రతినిధి )

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రెండవ రోజు స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం ఉదయం అగ్ని ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమాన్ని శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు ఈ వేడుకలను అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి, ఆలయ ఈవో ఎ. భాస్కర రావు స్వామి వారిని దర్శించుకున్నారు. ధ్వజారోహణం ప్రత్యేకత బ్రహ్మోత్సవాలలో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా నూతన తెల్ల వస్త్రంపై గరుడున్ని చిత్రించి 27 విధాలైన ఉపచారంలతో పూజాధికాలు నిర్వహించి గరుడగద్యం, విష్ణు గద్యాధులు, గీత తాళ లయాత్మకముగా పఠిస్తూ ధ్వజ స్థంబంపై ధ్వజపటంను అలంకరించారు.గరుడమూర్తికి ముద్దాన్నాన్ని నివేదించారు. సంతానాన్ని పొందని స్త్రీలు ఈ ముద్దాన్న ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానం కలుగుతుందని భక్తులు భావిస్తారు. ధ్వజపటాన్ని, ధ్వజ స్థంభానికి అలంకరించి సకల దేవకోటిని, ప్రాణికోటిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించే ప్రక్రియే ధ్వజారోహణమని ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. సాయంత్రం స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం భేరీపూజ, దేవతాహ్వానం, హవనం ప్రారంభించారు. శబ్ద బ్రహ్మోపాసనకు సూచకంగా ఆయా రాగ, తాళాలతో మంత్రబద్ధమైన శ్లోకాలను పఠిస్తూ భేరీ తాడనం చేసి ఈ వేడుక నిర్వహించారు. భేరీతాడనం ఎంతవరకు వినిపిస్తే అంతవరకు సమస్త శుభాలు కలుగుతాయని ఆలయ అర్చకులు భక్తులకు వెల్లడించారు.





## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత


తుర్కపల్లి, మార్చి 02(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి ఆలేటి వీర మల్లయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు ఆలేటి ఆనంద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, బొత్తరాజు , తుప్పుడు మల్లయ్య, ఆలేటి బాలరాజ్, ఆలేటి చంద్రయ్య,, కటికం మల్లేష్ పాల్గొన్నారు

## అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి, మార్చి 02(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత




పాఠశాలలో ఆదివారం 1999- 2000 సంవత్సర బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నుండి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు .చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురి అయ్యారు. చదువు చదువులు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు:సిఐ. నాగరాజు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొంపల్లిలోని ఆడమ మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఆటో డ్రైవర్లు(100)తో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.





ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... డ్రైవర్లు యూనిఫాం ధరించడం, ఆటోలకు 4 వైపులా నంబర్ ప్లేట్లు ఉండేలా చూడడం, ఆటోలకు సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను మెయింటెయిన్ చేయాలని సూచించారు. ఓనర్, డ్రైవర్ పేర్లతో కూడిన బోర్డును అమర్చడం వంటి వాటి గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐలు నవీన్ రెడ్డి, పీసీ నవీన్, శుభం, శ్రీనివాస్ పాల్గొన్నారు.





## కుత్బుల్లాపూర్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి:ఎమ్మెల్యే

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో మిథిలానగర్ లో స్ట్రీట్ లైట్లను ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కస్తూరి బాల్రాజ్, కుమలకర్, సాయినాథ్ నేత, రచ్చ చక్రధర్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గుప్తా, మురళీకృష్ణ, నారాయణ చౌదరి, మహేందర్ రెడ్డి, మిథిలా నగర్ కాలనీవాసులు సురేష్ మద్దు, కిరణ్ చక్రవర్తి, సి.రాయుడు, యజ్ఞేష్ రావు, ఎం.జనార్దన్ రెడ్డి, భీమేష్, ప్రవీణ్, డాక్టర్ చారి, విజయ్ వర్మ, హనుమంతరావు, చంద్రమోహన్, రామకృష్ణ కోగటి తదితర నాయకులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెన్నంగి వెంకటేష్ ముదిరాజ్, తలారి రాజుకుమార్ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ, చెలుకల అశోక్, పండుగ శ్రీశైలం ముదిరాజ్, టీంకు, లక్ష్మణ్, సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్, (ప్రజా కలం (ప్రతినిధి) మార్చ్ 02:

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట కలిసి చదువుకున్నారు, పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరికొందరు వ్యాపారం ఇతర రంగంలో కొనసాగుతున్నారు. బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్



మండల కేంద్రంలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 2000-2001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాలెం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలకరింపుల ఆలింగనాల నడుమ ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి 25 సంవత్సరాల తర్వాత అందరినీ కలుసుకోవడంతో సందడి నెలకొంది. ఇక నుండి అందరూ టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ చరవాణిలలో బంధించుకున్నారు.

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకం మరింత బాధ్యతను పెంచింది వరదబట్టు వేణు రాజ్

నిజామాబాద్, (ప్రజా కలం (ప్రతినిధి) మార్చ్ 02:

ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామకం కావడం జరిగింది. ప్రస్తుతం వేణు రాజ్ ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు . ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా వరదబట్టు వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నా కష్టాన్ని గుర్తించి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్ మరియు ప్రతీక్ సింగ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి అన్న గార్లకు అలాగే నా నియామకానికి కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మరియు నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు,నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇకపై కూడా మీ అందరి సహాయ సహకారాలు అమూల్యమైన సూచనలు నాకు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.





## బహుళ జాతి కంపెనీ చేత మోసపోయిన రైతులకు న్యాయం చేకూర్చే ప్రక్రియ ప్రభుత్వమే చేపట్టాలి

### మోసపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రెండు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.

### నష్టపోయిన రైతులను కలిసిన బీఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి

వెంకటాపురం మార్చి 2 (ప్రజా కలం ప్రతినిధి)

బర్లగూడెం పంచాయతీ పరిధిలో హైటెక్ సిన్జెండా బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ఆదివారం బహుజన సమాజ్ పార్టీ వెంకటాపురం మండలం మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో బాధ్యత రైతులను కలిసి పరిశీలించడం జరిగింది. రైతులు వారి బాధలను బీఎస్పీ మండల కమిటీకి నాయకులకు తెలియజేశారు. 15 రోజుల నుండి రైతులు నష్టపోయామని తమ గోడు ను కలెక్టర్ కు వివరించిన ఫలితం లేకపోయిందని కనీసం ఏ అధికారి వచ్చి పంటలను చూసి వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరంకు టన్ను దిగుబడి కూడా రాలేదని రైతు పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ..రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నారా లేరా అని మండిపడ్డారు.

ములుగు జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగారు రైతుల గోడు తెలవట్లేదని రైతుల పక్షాన ప్రతిపక్షం కూడా మాట్లాడట్లేదని వాపోయారు. అధికార ప్రతిపక్షం పూర్తిగా హైటెక్ సిన్జెండా కంపెనీలకు మద్దతిస్తున్నారని రైతులకు మాత్రం బిఎస్పి పార్టీ అండగా ఉంటుందని అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఎకరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి రక్షణ పొందే హక్కు ప్రాథమిక హక్కుల్లో ఒక భాగం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోసం చేసిన సింజంట హైటెక్ మొక్కజొన్న కంపెనీ నుండి రక్షణ కల్పించే బాధ్యత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నష్టపోయిన మొక్కజొన్న రైతుల దగ్గర ప్రామేసర్ నోటిమీద సంతకం చేయించుకుంటున్నారని, ఈ కంపెనీలను తన్ని తరిమేసే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. వందమందికి పైగా రైతులు ఒక పంచాయతీలో నష్టపోయారని మండలంలో చూస్తే ఇంకా ఎంతమంది నష్టపోయి ఉంటారోనని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకి మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎలక్షన్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ బిఎస్పీ మండల నాయకులు వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



నిజామాబాద్,(ప్రజా కలం (ప్రతినిధి)మార్చ్ 02:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 03వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శాసన మండలి ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పోలింగ్ ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



## విలేకరి జ్యూస్ స్టాల్ ను ప్రారంభించిన ఎస్సై రమణారెడ్డి

ప్రజాకలం ప్రతినిధి కొత్తగూడెం మార్చి 02:

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కోసం నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఉన్న సంజయ్ నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా (బడే) స్వశక్తితో ఏర్పాటు చేసిన జ్యూస్ స్టాల్ ను లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

వ్యాపారం దినదినాభివృద్ధి సాధించి, మంచి లాభాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, ఇమ్రాన్, విజయ్, మతిన్, ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి శ్రీను, మెట్రో విలేఖరి రాందాస్, డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పొడుతూరి ప్రేమ్ సాయి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం మార్చి 02:

టిపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్ కుమార్ భద్రాచలం అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పొడుతూరి ప్రేమ్ సాయి ని నియమించారు. హైదరాబాద్ గాంధీభవన్ నందు జరిగిన పార్లమెంట్ టిపిసిసి సోషల్ మీడియా డాష్ బోర్డ్ ట్రైనింగ్ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా యూత్ కాంగ్రెస్ భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు పొడుతూరి ప్రేమ్ సాయి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ,చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను పల్లె పల్లెకు గడపగడపకు విస్తృతంగా తీసుకువెళ్తానని ఆయన నేటి గదర్ న్యూస్ కి తెలిపారు. తనని గుర్తించి ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించినందుకు ప్రేమ్ సాయి కి కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా డైమండ్ పబ్లిక్ స్కూల్ అన్యువల్ డే..

హనుమకొండ మార్చి 2 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ హసన్ పర్తి లోని బి జె ఆర్ గార్డెన్ లో డైమండ్ పబ్లిక్ స్కూల్ అన్యువల్ డేకార్యక్రమాన్ని శాలిగ్రహం పేరుతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం బంధు వెంకట్,యాట మహిపాల్ రెడ్డి,జగదీష్,కనకరాజు ముఖ్య అతిథికి ఎం. ఈ. ఓ.రాజి



రెడ్డి స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్కూల్ ఆవిర్భవించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా స్కూల్ అన్యువల్ డే కార్యక్రమానికి శాలిగ్రం పేరుతో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులందరూ కూడా భవిష్యత్తులో తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో క్రియాశీలకమైనటువంటి ఒక ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని ఉన్నతమైనటువంటి స్థానాలలో ఉండాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### -వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్

వాజేడు మార్చ్ 02(ప్రజా కలం)ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల కులగణను కొరకు పోరాడుతూ బీసీల కొరకు అహర్నిశలు ముందుకు వెళుతున్న తీన్మార్ మల్లన్నను ఈ ప్రభుత్వం సస్పెన్షన్ చేయడంపై వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంలో ఉన్నటువంటి అగ్రకుల వర్ణాలకు చెందినటువంటి నాయకులు రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ నాయకులను తొక్కేస్తున్నారు. దానికి ఉదాహరణ తీన్మార్ మల్లన్న సస్పెన్సే. అలా సస్పెన్స్ చేయాలంటే ముందుగా ప్రభుత్వంపై మరియూ ముఖ్యమంత్రి గారి పైనే విమర్శలు చేసినటువంటి అనేకమంది అగ్రవర్ణాలకు చెందినటువంటి నాయకులు ఎంతోమంది ఉన్నారు. వారిని చేయకుండా బీసీల ఐక్యత కొరకు పోరాడుతున్నటువంటి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం సరికాదని బీసీల కొరకు అహర్నిశలు కష్టపడుతున్నటువంటి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ను ఖండిస్తూ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రం అంతట బీసీ నాయకులు ముందుకొచ్చి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.




## యాజుర్ పబ్లిక్ స్కూల్లో సైన్స్ ఫెయిర్..

హనుమకొండ మార్చి 2 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ హంటర్ రోడ్ నేషనల్ మార్ట్ ఎదురుగా యాజూర్ పబ్లిక్ స్కూల్లో సివి రామన్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్




ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముత్యాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ప్రతి మనిషి జీవితంలో ఒక భాగమని ఆదిమానవుని కాలం నుండి అంతరిక్షంలోకి వెళ్లేందుకు మానవుని మేధస్సు అభివృద్ధి చెందిందని విద్యార్థుల చేత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి లోని నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జలీల్ హైమద్ మాట్లాడుతూ రాబోయే తరానికి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు గొప్ప సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన సైన్స్ మోడల్స్ ఆహుతులను ఎంతోగాను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజనరీ డైరెక్టర్ దాస్యం ధీరజ్, ప్రిన్సిపాల్ రమ్యశ్రీ,బోధన బోధనేతరా సిబ్బంది స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐడీఓసీలో అధికారికంగా శ్రీపాదరావు జయంతి

నిజామాబాద్,(ప్రజా కలం (ప్రతినిధి) మార్చ్ 02:

శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్ విచ్చేసి, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జె.ముత్తెన్న, ఎన్.ఐ.సీ అధికారి మధు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

పాలేరు మార్చి 02(ప్రజా కలం న్యూస్)

పాలేరు ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం, ఖమ్మం రూరల్ మండలం,పోలేపల్లి గ్రామాల్లో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కొక్కు.రాజు,కిషన్ ఖమ్మం రూరల్ మండల నాయకులు ఆడేపు. ఆంజనేయులు,చారి, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను వెంటనే రాష్ట్ర, కేంద్ర ఆదుకోవాలి

### రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరావు.

పాలేరుమార్చి 02 ( ప్రజా కలం న్యూస్ )

ఆరుగాలం కష్టపడి,లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి, వాతావరణ పరిస్థితులు బాగా లేక అధిక చీడపీడలు ఆశించి, దిగుబడి తగ్గన మిర్చి రైతులకు కనీసం కూలీలు ఖర్చు కూడా లభించని పరిస్థితి ఉందని, కనీసం మిర్చికి క్వింటాకు 25 ధర చెల్లించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరావు కోరారు. పాలేరు నియోజకవర్గంలోని ముజ్జుగూడెం గ్రామంలో ఆదివారం రైతులు ఆరబోసిన పలు మిర్చి కల్లాలను రైతు సంఘం ప్రతినిధి బృందంతో కలిసి సందర్శించారు.ఈ సందర్బంగా రైతులు చెప్పే సాధకభాదలు విన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంమే నేరుగా మార్క్ ఫైడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యపై నేడు (సోమవారం)రైతు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే మహాధర్నాలో రైతులంతా వేలాదిగా కదిలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు మారుతి కొండలరావు, యడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, సైదారావు,సత్యం, కృష్ణయ్య,మిర్చి రైతులు ఏటుకూరి రమేష్, సిరికొండ వీరయ్య,మన్నే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## 175 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న భారతీయ భువైజ్ఞానిక సర్వే సంస్థ

హైదరాబాద్, మార్చి 2 (ప్రజా కలం ప్రతినిధి)

భారత ప్రభుత్వం, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన భారతీయ భువైజ్ఞానిక సర్వే సంస్థ (జి.ఎస్.ఐ) 1851లో స్థాపించబడి 175 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ప్రపంచంలోనే రెండవ అతి పురాతన మరియు అతిపెద్ద భువైజ్ఞానిక సర్వే సంస్థ. జి.ఎస్.ఐ సంస్థ స్థాపించబడి 175 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని జి.ఎస్.ఐ దక్షిణ క్షేత్రం మరియు శిక్షా సంస్థ ప్రధాన కార్యాలయం సంయుక్తంగా 2 మార్చి 2025న ఉదయం 08:00 గంటలకు ట్యాంక్ బండ్ దగ్గర సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ వద్ద వాకథాన్ (వాకింగ్) ఈవెంట్‌ను నిర్వహించారు. దేశాభివృద్ధికి 175 సంవత్సరాల నుంచీ జి.ఎస్.ఐ చేస్తున్న సేవ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటుగా వాకింగ్ వల్ల కలిగే శారీరక మరియు మానసిక శ్రేయస్సు గురించీ తెలియజేయడం జరిగింది. దక్షిణ భారత దేశం లో గత 175 సంవత్సరాల లో జి.ఎస్.ఐ దక్షిణ క్షేత్ర కార్యాలయం నిర్వహించిన పనుల మీద రాసిన సావనీర్ (పుస్తకం) ను శ్రీ ఎస్.డి. పాట్బాజే, అదనపు డైరెక్టర్ జనరల్ మరియు జి.ఎస్.ఐ దక్షిణ క్షేత్ర హెడ్ ఇతర జి.ఎస్.ఐ సీనియర్ అధికారుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ఖనిజాలు, శిలలు, శిలాజ ఇంధనాలు మరియు శిలాజాల నమూనాలను స్టాల్ లో ప్రదర్శించారు. ఆ తర్వాత, జి.ఎస్.ఐ గత 175 సంవత్సరాల నుండి దేశానికి చేసిన అద్భుతమైన సేవకు ప్రతీకగా 175 త్రివర్ణ బెలూన్‌లను విడుదల చేసి వాకథాన్ (వాకింగ్) కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ వాకథాన్ (వాకింగ్) కార్యక్రమం సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ నుంచి నెక్లెస్ రోడ్డు మీదుగా స్ఫూర్తి స్థల్ వరకు, తిరిగి సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ వరకు సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ నుండి ప్రారంభమై నెక్లెస్ రోడ్ మీదుగా స్ఫూర్తి స్థల్ వరకు వెళ్లి



తిరిగి సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ వద్దకు 3 కిలోమీటర్ల మేర నడవడం తో పూర్తయింది. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంస్థల విద్యార్థులు, విద్యావేత్తలు, జియో సైంటిస్టులు, ప్రజలు మొత్తము 1000 వెయ్యి మంది పాల్గొన్నారు అని డా. మల్లేష్ గంజి, ప్రజా సంబంధాల అధికారి తెలిపారు.











# బీఎస్సీ చదివి..సొంత వ్యాపారం వైపు కదిలి

## - ఫార్మా కంపెనీలో ఉద్యోగం వదిలి...వ్యాపారం వైపు ముగ్గుచూపి ...!
## - వివిధ రకాల కాఫీ రుచులు పంచుతూ..వ్యాపారంలో మేటిగా నిలుస్తూ...!
## - నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న బీఎస్సీ పట్టాదారుడు...
## - మిస్టర్ చాయ్ వాలా గణేష్...!!




వికారాబాద్ జిల్లా మార్చి (ప్రజాకలం ప్రతినిధి ): బాగా చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించి కుటుంబంతో హ్యాపీగా సెటిల్ అవ్వాలి. ఈ విషయాన్ని ప్రతి యువకుడు అనుకుంటూ ఉంటారు. మంచి ఉద్యోగం సాధిస్తే లైఫ్ సెట్ అయినట్లే భావిస్తారు. అయితే కొందరు నలుగురు నడిచే బాటలో నడవకుండా కొత్తగా ట్రై చేసి సక్సెస్ అవుతూ ఉంటారు.ఇలా సక్సెస్ అయిన యువకుడే మిస్టర్ గణేష్ ఆ యువకుడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. గణేష్ అనే యువకుడు బీఎస్సీ చదివాడు..ఈస్ట్ ఫార్మా కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగం వదిలి ఇంటికి పరిమితమయ్యాడు.ఉన్నత చదువు చదివానని ఏనాడూ గొప్పలకు పోలేదు. సొంత వ్యాపారం వైపు మొగ్గు చూపాడు.వివిధ రకాల చాయ్ రుచులు పంచుతూ వ్యాపారం చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉంటూనే ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం ఆర్కతల గ్రామానికి చెందిన తలారి గణేష్ వికారాబాద్ లోని తక్షశిల కళాశాలలో బీఎస్సీ చదువుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇటు ఈస్ట్ ఫార్మా కంపెనీలో పనిచేశాడు. 2023 ఉద్యోగం పర్మనెంట్ అయినా కూడా ఇంకా తనలో ఉన్న ప్రతిభను ప్రైవేట్ వ్యాపార పరంగా రాణించాలని కుతూహాలంతో ఇంటికి తిరిగి వచ్చాడు.వ్యవసాయం కుటుంబ నేపథ్యం కావడంతో తనకు ఇష్టమైన మిస్టర్ చాయ్ వ్యాపారాన్ని కొనసాగించాడు. ఉన్నత చదువులు చదివమన్న భావనతో చాలా మంది యువకులు పనిచేయకుండా కాలక్షేపం చేస్తున్న నేటి రోజుల్లో బీఎస్సీ మ్యాస్ వంటి ఉన్నత చదువు చదివిన గణేష్ అనే యువకుడు తపన ఉంటే ఏదైనా చేయవచ్చని సంకల్పంతో ప్రవేట్ వ్యాపారాన్ని ఎంచుకొని ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చిన్నతనం నుంచే సొంత బిజినెస్ లో రాణించాలని ఆశ...

తలారి గణేష్ –నవాబ్ పేట్ మండలం.ఆర్కతల గ్రామం

చదువుతోపాటు ఈస్ట్ ఫార్మా కంపెనీలో ఉద్యోగిగా చేరా.తన ప్రతిభకు మంచి హోదా ఉద్యోగంలో చేరిన కూడా ఈ ఉద్యోగం సంతృప్తిని ఇవ్వలేదు.కారణం నాకు సొంత బిజినెస్ పై ఉన్నటువంటి మక్కువే. ఇలా అన్న అభిరుచులను గుర్తించిన స్నేహితులు కుటుంబీకులు ఆ దిశగా ప్రోత్సహించారు.దీంతో ఉద్యోగాన్ని వదిలి "మిస్టర్ చాయ్"అనే సొంత వ్యాపార బిజినెస్ ప్రారంభించాను. మొదట్లో వ్యాపారంలో కొంచెం ఇబ్బందిగా ఉన్నా కూడా ఇప్పుడు బాగానే ఉందని మిస్టర్ చాయ్ వాలా గణేష్ చెప్పారు.మిస్టేక్ చాయ్ కొత్త కొత్త రుచులను చాయ్ ప్రియులకు పంచుతూ ఒక కొత్త ప్రణాళికను ఎంచుకున్నానని అన్నారు.ప్రైవేట్ సంస్థలో పని చేయడం కంటే ఇంటి వద్దే ఉంటూ తల్లిదండ్రులను చూసుకుంటూ సొంత వ్యాపారంలో రాణించడం సంతోషాన్నిస్తుందని చెప్పారు.

# ఉద్యమ వీరుడు మహేందర్ రెడ్డికి ఘన నివాళులు...!!

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి...!!
## - రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్

వికారాబాద్ జిల్లా మార్చి 03(ప్రజాకలం ప్రతినిధి )

తెలంగాణ ఉద్యమంలో మహేందర్ రెడ్డి పాత్ర మరవ లేనిదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. మహేందర్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా.. శుభప్రద్ పటేల్ తో పాటు నవాబు పేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి.. మహేందర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం,ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్యమకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,కోశాధికారి మాణిక్య రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి, మల్లేశం, జైపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, నాగేష్ ఉద్యమకారులు తిమ్మని శంకర్ , ప్రభాకర్ రెడ్డి కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వేసవిలో నీటి సరఫరా డిమాండ్‌ను

# ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి

## అధికారులకు వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా కలం ప్రతినిధి)

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మాదాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ..వేసవిలో వచ్చే నీటి డిమాండ్ ను ఎదుర్కోవడానికి అధికారులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే డెలివరీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అవసరమైతే అదనపు ట్యాంకర్లు, సిబ్బందిని సమకూర్చుకోవాలని చెప్పారు. మెరుగైన సేవలు అందించేందుకు ఏమైనా అవసరాలుంటే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వాటిని మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ అశోక్ రెడ్డి భేటీ

ట్యాంకర్ డ్రైవర్లతోఎండీ అశోక్ రెడ్డి మాట్లాడారు.మాదాపూర్ లో ఉన్న ట్యాంకర్లలో బుకింగ్స్‌కు లేక కొన్ని ఖాళీగా ఉంటున్నట్లు వారు ఎండీకి దృష్టికి తీసుకు వచ్చారు.

ట్యాంకర్ బుకింగ్, డెలివరీ లాగ్ బుక్‌ను ఆయన పరిశీలించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి? ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాదాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ లో 6 ఫిల్లింగ్ పాయింట్స్, 80 ట్యాంకర్లు ఉండగా.. రోజుకి 600 ట్రిప్పులు డెలివరీ చేస్తున్నారు. 80 శాతం బుకింగ్స్ ను 6-12 గంటల్లో డెలివరీ చేస్తుండగా..మిగిలిన 20 శాతం 24 గంటల్లో డెలివరీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 600 ట్రిప్పులు డెలివరీ చేస్తుండగా.. రాబోయే రోజు ల్లో 1200 బుకింగ్స్ వచ్చినా డెలివరి చేసే సామర్థ్యం ఉందని జీఎం, ఎండీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఈడీ మయాంక్ మిట్టల్ ఇన్‌స్పెక్షన్

జలమండలి ఈడీ మాయంక్ మిట్టల్ పలు ఫిల్లింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. షాపూర్‌నగర్, మౌలాలి,ఎల్లారెడ్డి గూడ ఫిల్లింగ్ స్టేషన్లకు వెళ్లారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి? ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు తనిఖీ చేశారు. ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌ఛార్జిలతో మాట్లాడి వివరాలు కనుక్కున్నారు. నీటి సరఫరాలో అంతరాయం: మసీద్ బండ సెక్షన్ లో TGNPDCL శాఖ నిర్వహణ పనులు చేపడుతోంది. దీంతో ఆ సెక్షన్ పరిధిలో ఉన్న ఫిల్లింగ్ స్టేషన్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చెయ్యడం ఆగింది. ఒకే ఫిల్లింగ్ స్టేషన్ తో ( గ్రావిటీ ద్వారా నడిచే) నీటి సరఫరా చేస్తున్నారు.

# 'పాలేరు'కు మహర్దశ

## - రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు
## - మంత్రి పొంగులేటి చొరవతో జీవో ఆర్ టీ నెం. 68 విడుదల చేసిన ప్రభుత్వం
## - హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు.

పాలేరు మార్చి 02( ప్రజా కలం న్యూస్ )



పాలేరు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలకు నూతన భవనం.. కూసుమంచిలో కొత్త జూనియర్ కళాశాల.... ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నర్సింగ్ కళాశాల... పొన్నెకల్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల... నియోజకవర్గంలోని ఆయా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.... ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు... ఇలా చెప్పుకుంటూ పోతే గడిచిన 15 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. పాలేరు నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాజాగా కూసుమంచి కేంద్రంగా 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 100పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 24వ తేదీన రూ. 45.50కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.68 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి పాలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

ఖమ్మం మార్చి 02(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని ఆదివారం మంచికంటి భవన్ నందు సత్తుపల్లి సదాశివునిపేట గ్రామంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని రాయల నాగేశ్వరరావు అన్నారు.. వెంకటేశ్వర్లు విధులపరంగా పనిచేసి పలువురి మన్ననలు పొందారాన్నారు.వివిధ గ్రామాలలో పశువైద్యసేవాలు అందించి రైతుల మనసులో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి జీవిత కాలంలో వారి ఆయురారోగ్యం పట్ల శేష జీవితం గడిపేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. అనంతరం తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, అతని సతీమణి భవానీ ను శాలువా పూలమాలలతో సత్కరించారు.




## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి
## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం మార్చి 02( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ మరియు కోదాడ శాఖ లను అభినందించారు. ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య , సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# తల్లాడలో ఘనంగా ముగిసిన సృష్టికర్త రాజ్య సువార్త పండగలు

## మూడు రాత్రులు జరిగిన అద్భుతమైన క్రీస్తు విశ్వాస ఘన కూడికలు...
## పాస్టర్ పరంజ్యోతి నేతృత్వంలో భారీగా కదలిన క్రైస్తవ సోదరలు...

తల్లాడ మార్చి 02, (ప్రజా కలం న్యూస్ ):

మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ఆవరణలో దైవజనులు పాస్టర్.యం. పరంజ్యోతి, అజయ్ బాబు నేతృత్వంలో మూడు రోజుల పాటు ఫిబ్రవరి 27,28 మార్చి 01 తారికుల్లో సృష్టికర్త రాజ్య సువార్త అనే శక్తి వంతమైన క్రీస్తు స్వస్థత పండగలు శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఈ మూడు రోజులు జరిగిన ఈ సభలలో హైదరాబాద్ నుండి దైవ జనులు పాల్గోన్నారు.సభల నుద్దేశించి వారు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం లోకరీతిలో నడవక ఏర్పరచబడిన జనాంగముగా ఉండాలని మన ప్రతి కదలిక దైవాను సంభతితమై ఉండాలని ప్రతిచోటా,ప్రతి సమయం దేవునికే సమర్పించాలని ఈ సందర్భంగా వారు ప్రసంగించారు.అనంతరం ఇంత బారంతో కూడన ఈ సభలు అనేకులను రక్షణ మార్గంలో నడపించాలన్న సంకల్పం మహా



దొడ్డదని ఇటువంటి రక్షణ సువార్త సభల నిర్వహణకు ప్రయాసపడ్డ స్థానిక సంఘ కాపరులు పాస్టర్ పరంజ్యోతి,అజయ్ బాబు లు నిజంగా అభిందనీయులని ఈ సందర్భంగా వారు అభినందించారు.. ఈ కార్యక్రమంలో క్యయరీ కమిటీ సభ్యులు, మండలంలో పనిచేస్తున్నాపాస్టర్ లు, క్రైస్తవ సోదరీ,సోదరీ మణులు,యవ్వనస్థులు తదితరులు వేలాదిగా పాల్గొన్నారు...

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com